Published from Kakinada

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు లోపలి పేజీలో

కాకినాడ KAKINADA | సంపుటి:01 | సంచిక:154 | బుధవారం | జులై 02, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-

Vol.No.01 | Issue No.154 | Wednesday | 02 July 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana




తూర్పుగోదావరి జిల్లా మలకపల్లిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం

ప్రతినెలా ఒకటో తేదీన గ్రామాల్లో పండగ వాతావరణానికి పింఛన్లే కారణమన్న ముఖ్యమంత్రి

గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పింఛన్లు సరిగా ఇవ్వలేదని విమర్శ

సూపర్ సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామని స్పష్టీకరణ

ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ

ప్రజావేదికలో డప్పు వాయించి అందరినీ ఉత్సాహపరిచిన చంద్రబాబు

# ఆ విధ్వంసాన్ని నా జీవితంలో చూడలేదు

## యువతకు నిరుద్యోగ భృతి ఇచ్చి కుటుంబ పెద్దగా ఉంటా: సీఎం చంద్రబాబు

పేదలను ఆదుకునేలా 'పేదల సేవలో' కార్యక్రమం చేపట్టామని.. ఈ కార్యక్రమం ప్రపంచంలో ఎక్కడా జరగడం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా మలకపల్లి ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఒకటో తేదీన పింఛన్లు ఇవ్వటం వల్ల ప్రజలు ఆనందంతో ఉన్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పెన్షన్లు సరిగా ఇవ్వలేదని విమర్శించారు. వైసీపీలో జరిగిన విధ్వంసాన్ని తన జీవితంలో ఎప్పుడూ చూడలేదని అన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. భారతదేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా పింఛన్లు ఇస్తున్నామని వెల్లడించారు. నూటికి 13 మందికి పింఛన్లు ఇచ్చే ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని చెప్పుకొచ్చారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు మరోసారి స్పష్టం చేశారు. ఏపీని పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని.. విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తామని అన్నారు. గతంలో వ్యవస్థలన్నీ పడకేశాయని, ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని వ్యాఖ్యానించారు. 'అభివృద్ధి చేస్తాం.. సంపద సృష్టిస్తాం.. ఆదాయం పెంచుతామని' వెల్లడించారు.

పెరిగిన ఆదాయం పేదలకు పంచి అభివృద్ధికి ఖర్చు పెడతామని చెప్పుకొచ్చారు.

తన తల్లి పడిన కష్టం ఏ మహిళకూ ఉండకూడదని ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు చంద్రబాబు.

2

ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇస్తున్నామని వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.



## వల్లభనేని వంశీకి నకిలీ పట్టాల కేసులో బెయిల్

మొత్తం 10 కేసుల్లోనూ బెయిల్ రావడంతో విడుదలయ్యే అవకాశం

షరతులతో బెయిల్ ఇచ్చిన నూజివీడు కోర్టు

వంశీ బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం పిటిషన్

ప్రభుత్వ పిటిషన్‌పై రేపు విచారణ జరపనున్న సర్వోన్నత న్యాయస్థానం

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఒకేరోజు ఊరట, ఉత్కంఠ ఎదురయ్యాయి. తనపై నమోదైన అన్ని కేసుల్లోనూ బెయిల్ లభించడంతో ఆయన విడుదలకు మార్గం సుగమమైందని భావిస్తున్న తరుణంలోనే, ఆయన బెయిల్‌ను రద్దు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించడం తీవ్ర ఉత్కంఠకు దారితీసింది. ఈ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం రేపు విచారణ చేపట్టనుండటంతో వంశీ భవితవ్యం ఏమిటన్నది ఆసక్తికరంగా మారింది.వివరాల్లోకి వెళితే, ఏలూరు జిల్లా నూజివీడు కోర్టులో నమోదైన నకిలీ ఇళ్ల పట్టాల కేసుకు సంబంధించి నూజివీడు కోర్టు వంశీకి బెయిల్ మంజూరు చేసింది.

మిగతా 2లో

## ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు బీవీ పట్టాభిరామ్ కన్నుమూత

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-



ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి బీవీ పట్టాభిరామ్ (75) కన్నుమూశారు. సోమవారం రాత్రి హైదరాబాద్‌లో ఆయన గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. తన మాటలతో లక్షలాది మందిలో స్ఫూర్తి నింపిన పట్టాభిరామ్ ఆకస్మిక మరణం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది.బీవీ పట్టాభిరామ్ కేవలం వ్యక్తిత్వ వికాస నిపుణుడిగానే కాకుండా, పేరుగాంచిన ఇంద్రజాలికుడిగా, మానసిక నిపుణుడిగా కూడా తెలుగు ప్రజలకు సుపరిచితులు. అనేక పుస్తకాలు, టెలివిజన్ కార్యక్రమాలు, వేలాది ప్రసంగాల ద్వారా ఆయన సమాజంలో సానుకూల దృక్పథాన్ని పెంపొందించేందుకు విశేష కృషి చేశారు.

### పట్టాభిరామ్ గారి మృతి దిగ్భ్రాంతికి గురి చేసింది: నారా లోకేశ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బీవీ పట్టాభిరామ్ కన్నుమూశారు. గుండెపోటుతో ఆసుపత్రిలో చేరిన ఆయన, చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మెజీషియన్, హిప్నాటిస్టు, రచయిత, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్‌గా ఆయన తెలుగు ప్రజలకు సుపరిచితులు. ఆయన మరణ వార్తతో వ్యక్తిత్వ వికాస రంగంలో విషాదం నెలకొంది. పట్టాభిరామ్ మరణం పట్ల ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ సోషల్ మీడియా వేదికగా నివాళులర్పించారు. "ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, మెజీషియన్ బీవీ పట్టాభిరామ్ గారి మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.

మిగతా 2లో

## సుప్రీంకోర్టు ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు!

సిబ్బంది నియామకాలు, ప్రమోషన్లలో కొత్త విధానం

ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 7.5 శాతం కోటా కేటాయింపు

జూన్ 23 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త రూల్స్



న్యూఢిల్లీ:దేశ అత్యున్నత న్యాయస్థానం భారత సుప్రీంకోర్టు చరిత్రలో ఒక కీలకమైన, చారిత్రక నిర్ణయం తీసుకుంది. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లకు తొలిసారిగా, తన సిబ్బంది నియామకాలు మరియు పదోన్నతుల్లో షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ)కు రిజర్వేషన్ల విధానాన్ని అధికారికంగా అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం ద్వారా సామాజిక న్యాయం, సమాన ప్రాతినిధ్యం దిశగా సుప్రీంకోర్టు ఒక బలమైన ముందడుగు వేసినట్లయింది.ఈ కొత్త విధానాన్ని అమలు చేస్తూ జూన్ 24న సుప్రీంకోర్టు ఒక అంతర్గత సర్క్యులర్‌ను జారీ చేసింది. ఈ సర్క్యులర్ ప్రకారం, రిజర్వేషన్ల విధానం జూన్ 23, నుంచే అమల్లోకి వచ్చినట్లు స్పష్టం చేశారు. దీని ప్రకారం, కోర్టులో ప్రత్యక్ష నియామకాలు, పదోన్నతుల ద్వారా భర్తీ చేసే పోస్టుల్లో ఎస్సీ వర్గాలకు 15 శాతం, ఎస్టీ వర్గాలకు 7.5 శాతం కోటా వర్తిస్తుంది. ఈ రిజర్వేషన్ల అమలు కోసం రూపొందించిన 'మోడల్ రిజర్వేషన్ రోస్టర్', సంబంధిత రిజిస్టర్ల వివరాలను కోర్టు అంతర్గత నెట్‌వర్క్ అయిన 'సుప్‌నెట్'లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.ఈ రిజర్వేషన్ విధానం సుప్రీంకోర్టులోని రిజిస్ట్రార్లు, సీనియర్ పర్సనల్ అసిస్టెంట్లు, అసిస్టెంట్ లైబ్రేరియన్లు, జూనియర్ కోర్టు అసిస్టెంట్లు, ఛాంబర్ అటెండెంట్లు వంటి పలు స్థాయిల్లోని పోస్టులకు వర్తించనుంది.

మిగతా 2లో

# పార్టీలో యువజన విభాగం పదవి తొలి అడుగు

ఎమ్మెల్యే కావడం మీ అందరి లక్ష్యం కావాలి

ఎదగడం మీ చేతుల్లో ఉంది

మిమ్మల్ని పెంచడం నా చేతుల్లో ఉంది

మీరు ప్రజలతో నిత్యం మమేకం కావాలి

చిరునవ్వుతో పలకరించాలి.. వ్యవహరించాలి

ప్రజలకు కష్టం వస్తే వారితో కలిసి పోరాడాలి

ఈరోజు నుంచే పని మొదలు పెట్టండి

ప్రతిపక్షంలో ఉన్నప్పుడే రాజకీయాల్లో ఎదుగుతాం

అప్పుడే మంచి అవకాశాలు ఉంటాయి, వస్తాయి

అయితే విలువలు, విశ్వసనీయత చాలా ముఖ్యం.. నేను ఏనాడూ ఆ రెండింటినీ విడిచి పెట్టలేదు..

నేను, నా తల్లి తో ఈ ప్రస్థానం మొదలు పెట్టాను

విలువలకు కట్టుబడే రాజకీయాలు చేశాను..

వైయస్ జగన్

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి:

రాజకీయాల్లో ఎదుగుదలకు యువజన విభాగంలో పదవి కీలకమని, అది తొలి అడుగు కాగా, ఎమ్మెల్యే కావాలన్నదే ఆ పదవుల్లో ఉన్న వారి లక్ష్యం కావాలని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలతో నిత్యం మమేకం కావడం, ప్రతి ఒక్కరిని చిరునవ్వుతో పలకరించడం, ప్రజలకు కష్టం వచ్చినప్పుడు వారికి అండగా నిల్చి, వారితో కలిసి పోరాడడం.. ఈ మూడు లక్షణాలు ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని, అప్పుడే రాజకీయాల్లో నిలబడి ఎదుగుతారని ఆయన వెల్లడించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే రాజకీయాల్లో ఎదుగుదలకు అవకాశం ఉంటుందని, అందుకే చొరవ చూపి వెంటనే కార్యాచరణ మొదలు పెట్టాలని పార్టీ యువజన విభాగం ప్రతినిధుల సమావేశంలోవైయస్ జగన్ పిలుపునిచ్చారు.పార్టీ యవజన విభాగం ప్రతిని«ధుల సమావేశంలో జగన్ మాట్లాడుతూ"ప్రతిపక్షంలో ఉన్నప్పుడే అందుకు అవకాశం: ఈ సమావేశానికి వచ్చిన మీ అందరినీ ఇలా కలవడం చాలా సంతోషంగా ఉంది. పార్టీలో క్రియాశీలకంగా నిర్మాణ కార్యక్రమం సాగుతోంది. ప్రతిపక్షంలో ఉంటూ, ఎప్పటికప్పుడు ప్రభుత్వ విధానాలు ప్రశ్నిస్తూ, వారు హామీలు ఎగ్గొట్టే విధానాన్ని ఎండగడుతూ.. ఈ ప్రభుత్వాన్ని నిద్ర లేపుతున్నాం. ఇందులో చాలా క్రియాశీలకంగా ఉన్నాం. అయితే ఇంకా ఎదగాలి.మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడే నాయకుడి దృష్టిలో పడతారు. అధికారంలో ఉన్నప్పుడు, పాలకులకు పదవుల పంపకంపైనే ఎక్కువ దృష్టి ఉంటుంది, కాబట్టి నాయకుల దృష్టి అందరిపై అంతగా ఉండదు. ఎవరైనా నాయకుడిగా ఎదగాలంటే ప్రతిపక్షంలో ఉన్నప్పుడే అది సాధ్యం.మన పార్టీ నుంచి ఎన్నికైన వారిలో చాలా మంది కొత్తవాళ్లు.2011లో మన పార్టీ స్థాపించాం.

మిగతా 2లో



ప్రజాభూమి

## సుప్రీంకోర్టు ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు!

మొదటిపేజీ తరువాయి

ఈ ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించేందుకు కూడా చర్యలు తీసుకున్నారు. విడుదల చేసిన రిజర్వేషన్ జాబితాలో ఏవైనా లోపాలు ఉన్నాయని భావిస్తే, సిబ్బంది తమ అభ్యంతరాలను నేరుగా రిజిస్ట్రార్ (రిక్రూట్‌మెంట్) దృష్టికి తీసుకురావచ్చని సర్క్యులర్‌లో పేర్కొన్నారు. ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయి హయాంలో ఈ చారిత్రక నిర్ణయం వెలువడటం గమనార్హం. షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవిని అధిష్ఠించిన రెండో వ్యక్తిగా జస్టిస్ గవాయి చరిత్ర సృష్టించారు. ఆయన పదవీకాలంలోనే అత్యున్నత న్యాయస్థానంలో రిజర్వేషన్ల అమలుకు మార్గం సుగమం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# సంపాదకీయం

## మారిన చంద్రబాబు వ్యూహం.. అందుకే 2029



ముఖ్యమంత్రి చంద్రబాబు టార్గెట్ సవరించుకున్నారా? అన్న చర్చ జరుగుతోంది. విజన్ 2047 పేరుతో 25 ఏళ్ల సుదీర్ఘ లక్ష్యాన్ని నిర్దేశించుకున్న చంద్రబాబు.. ఇప్పుడు 2029 టార్గెట్ తోనే పనిచేస్తున్నారని అంటున్నారు. ఆదివారం నిర్వహించిన టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీల సమావేశంలో చంద్రబాబు 2029 లక్ష్యంతోనే పనిచేస్తున్నట్లు వెల్లడించారు. సాధారణంగా 25, 30 ఏళ్లు తానే సీఎం అన్నట్లు మాట్లాడే చంద్రబాబు ఇప్పుడు ఈ ఐదేళ్ల తోపాటు మరో ఐదేళ్లు చాలు అన్నట్లుగా ప్రకటన చేయడం ఆసక్తికరంగా మారింది. టార్గెట్ 2029 అన్నట్లే తన నిర్ణయాలు ఉంటాయని ఆదివారం నాటి సమావేశంలో చంద్రబాబు ప్రకటించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాత్రం తమ ప్రభుత్వం మరో 25 ఏళ్లు ఉండాలని కోరుకుంటున్నారు. తమ పొత్తును ఎవరూ విచ్ఛిన్నం చేయలేరని చెబుతున్నారు. కానీ, ముఖ్య మంత్రి చంద్ర బాబు మాత్రం మరో ఐదేళ్లు అధికారంలో ఉంటే చాలు అన్నట్లు మాట్లాడటమే అందరినీ ఆలోచనలకు గురిచేస్తోంది. ఎప్పుడూ సుదీర్ఘ లక్ష్యాలు నిర్దేశించుకుని మాట్లాడే చంద్రబాబేనా? ఇలా మాట్లాడుతుంది అన్న సందే హం వ్యక్తం చేస్తున్నారు.అయితే చంద్రబాబు తన టార్గెట్ సవ రించుకోడానికి చాలా కారణాలు ఉన్నాయని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విజన్ 2020 పేరుతో పనిచేసిన చంద్రబాబు ఇప్పుడు స్వర్ణాంధ్ర 2047 నిర్దేశించుకున్నారు. అయితే ఆయన వయసు దృష్ట్యా 25 ఏళ్లు లక్ష్యంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. 75 ఏళ్ల వయసులో చంద్రబాబు 25 ఏళ్లు ప్రణాళిక పెట్టుకోవడంపై మాజీ సీఎం జగన్ పలుమార్లు బహిరంగంగా విమర్శలు గుప్పించారు. అయితే తనను వరుసగా రెండోసారి ముఖ్యమంత్రిగా కొనసాగించకపోవడం వల్ల రాష్ట్రానికి నష్టం జరుగుతోందని సీఎం చంద్రబాబు అభిప్రాయపడుతున్నారు.

మంత్రి నారా లోకేశ్ సైతం పలుమార్లు ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. స్థిరమైన ప్రభుత్వం ఉంటేనే స్థిరమైన అభివృద్ధి సాధించకవచ్చని పిలుపునిస్తున్నారు.మరోవైపు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి వైసీపీ నేతల అరెస్టు పర్వం కొనసాగుతోంది. వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలను అదుపు చేసేందుకు ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. మరోవైపు తాము 2029లో అధికారంలోకి వస్తే 'రప్పా.. రప్పా..' అంటూ వైసీపీ కార్యకర్తలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా తన వ్యూహాన్ని మార్చుకున్నారని అంటున్నారు. సుదీర్ఘ ప్రణాళికతో 20, 30 ఏళ్లు అధికారం అంటే ఉపయోగం లేదని భావిస్తున్న చంద్రబాబు ముందుగా ఐదేళ్లు.. తర్వాత మరో ఐదేళ్లు అన్న నినాదాన్ని తలకెత్తుకున్నట్లు చెబుతున్నారు.

ప్రస్తుతం ఐదేళ్ల పాలనలో ఏడాది పూర్తయిందని, ఇంకా నాలుగేళ్లలో ఇచ్చిన హామీలు నెరవేర్చి ఎన్నికలకు వెళ్లాలని చంద్రబాబు భావిస్తున్నారని చెబుతున్నారు. దీంతో 2029 ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ గెలవాలన్న టార్గెట్ పెట్టుకుని పనిచేస్తున్నారని చెబుతున్నారు. తాను ఒక్కడే కాకుండా, ఎమ్మెల్యేలు, ఎంపీలు అంతా కలిసికట్టుగా పనిచేస్తేనే అధికారం వస్తుందని అంటున్న చంద్రబాబు.. తన దారిలో అడ్డుగా నిలిచే ఎమ్మెల్యేలను వదులుకుంటానని ఘాటు వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశమవుతోంది. వచ్చే ఎన్నికల్లో గెలిస్తేనే కుమారుడు లోకేశ్ కి అధికార బదిలీ చేయడం సాధ్యమవుతుందన్న ఆలోచన కూడా ఇందులో ప్రధానమంటున్నారు. దీంతో చంద్రబాబు విజన్ 2047కి ముందు టార్గెట్-2029 నిర్దేశించుకున్నట్లు వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

## ఆ విధ్వంసాన్ని నా జీవితంలో చూడలేదు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలో సమర్థ నాయకత్వం అందించేవాళ్లెవరో ఆలోచించాలేగానీ, కులం మతం చూసి ఓట్లేస్తారా అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా మలకపల్లిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. అనంతరం పీ4 సభలో పాల్గొన్నారు. మార్గదర్శి-బంగారు కుటుంబాలతో మాట్లాడారు. ఈ సందర్భంగా వేదికపై సీఎం డప్పు కొట్టారు. అనర్హుల పింఛన్లు తొలగిస్తుంటే రాజకీయాలు చేస్తున్నారన్న సీఎం త్వరలోనే నిరుద్యోగ భృతికి శ్రీకారం చుడతామని ప్రకటించారు. అభివృద్ధి పథంలో రాష్ట్రం: ప్రతినెలా ఒకటో తేదీన గ్రామాలు కళకళలాడేందుకు పింఛన్లే ప్రధాన కారణమని సీఎం అన్నారు. పేదలను ఆదుకునేందుకు 'పేదల సేవలో' కార్యక్రమం చేపట్టామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పింఛన్లు సరిగా ఇవ్వలేదని ఇంకా వ్యవస్థలన్నీ పడకేశాయని ఆర్థిక వ్యవస్థ దెబ్బతిందని మండిపడ్డారు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని అన్నట్లుగానే విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే దిశగా వెళ్తున్నామని నెలకు రూ.2,750 కోట్లు పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. సంక్షేమ కార్యక్రమాలకు నాంది పలికామని సూపర్ సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామని సీఎం తెలిపారు.

ప్రపంచస్థాయిలో పర్యాటకం: గోదావరి పుష్కరాలను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహిస్తామని సీఎం వెల్లడించారు. అలానే రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధిపై త్వరలో సమావేశ నిర్వహిస్తామని పర్యాటక ప్రాంతాలను ప్రపంచస్థాయిలో తీర్చిదిద్దుతామని అన్నారు. ఇంట్లో పెళ్లి చేయాలంటే 7 తరాలు చూస్తారని అలానే రాష్ట్రంలో నాయకుడు కావాలంటే గుడ్డిగా ఓటు వేయవద్దని సూచించారు. రాష్ట్రంలో జీరో పావర్టీ, మెరుగైన జీవన ప్రమాణాలుండాలని అన్నారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు ప్రస్తుతం 510 సేవలు అందిస్తున్నామని రాబోయే రోజుల్లో 100 శాతం సేవలు అందిస్తామని సీఎం వెల్లడించారు.

పేదలను చులకనగా చూస్తే అంతే: తల్లికి వందనం కింద రూ.10 వేల కోట్లు జమ చేస్తున్నామని ఇంక ఆగస్టు 15 నుంచి ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం కూడా అమలు చేస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. యోగాంధ్రలో 2 గిన్నిస్ రికార్డులు, 21 వరల్డ్ బుక్ రికార్డులు వచ్చాయని అన్నారు. పేదలకు పింఛన్లు సేవాభావంతో అందజేయడం ముఖ్యమని అలానే పేదలను చులకనగా చూస్తే వదిలిపెట్టనని ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. రాజకీయ ముసుగులో ప్రజాధనం దుర్వినియోగం సబబు కాదని అన్నారు. ఇంక రాష్ట్రంలో ఎవరైనా డ్రగ్స్, గంజాయి అమ్మితే తాటతీస్తానని సీఎం హెచ్చరించారు.

## పార్టీలో యువజన విభాగం పదవి తొలి అడుగు

మొదటిపేజీ తరువాయి

నేను కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చినప్పుడు నా వెనక ఎవరూ లేరు. నేను, నా అమ్మ ఇద్దరం కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చాం. అప్పుడు నాతో రావడానికి కొందరు సిద్ధం కాగా.. ఇప్పుడు నా పరిస్థితే అగమ్య గోచరంగా ఉంది. కాబట్టి, నాతో రమ్మని చెప్పను. రాజకీయంగా తెరమరుగైపోతావ్ అంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నాతో రమ్మని చెప్పలేనన్నాను. దేవుడు దయ తల్చి, పరిస్థితులు చక్కబడ్డప్పుడు, నేను బాగున్నప్పుడు రమ్మని చెప్పాను. ఎందుకంటే అప్పుడు నేను కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌తో ఢీ కొడుతున్నాను. నేను, నా అమ్మ ఇద్దరితోనే పార్టీ ప్రస్థానం. మా వెనక ఎవరూ లేరు.నేను నా రాజకీయ జీవితంలో ఎప్పుడూ విలువలు, విశ్వసనీయతకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చాను.ఎన్ని కష్టాలు వచ్చినా.. ఏరోజూ నేను వాటి విషయంలో రాజీ పడలేదు. ఒంటరిగా మొదలై ఎదినాతో పాటు, కాంగ్రెస్‌ను వీడి 18 మంది వస్తామన్నారు. వారందరినీ రాజీనామా చేయమన్నాను. ఎంపీ ఎం.రాజమోహన్‌రెడ్డి కూడా వస్తానంటే, తననూ రాజీనామా చేయమన్నాను. అలా 18 మంది ఎమ్మెల్యేలు, ఎంపీ రాజమోహన్‌రెడ్డి అందరం ఉప ఎన్నికలకు పోయాం. అప్పుడు నాకు అత్యధిక మెజారిటీ, 14వ లోక్‌సభలోనే రికార్డు సష్టిస్తూ ఏకంగా 5.50 లక్షల మెజారిటీ వచ్చింది. పార్లమెంటులో అందరూ మనవైపే చూశారు. కానీ జీర్ణించుకోలేని పరిస్తితుల్లో... నాపై కక్ష కట్టారు. అలాగే ఎంపీగా ఎం.రాజమోహన్‌రెడ్డి కూడా కాంగ్రెస్‌లో కంటే ఎక్కువ మెజారిటీతో గెల్చారు. ఆ ఎన్నికల్లో పార్టీ నుంచి 15 మంది గెల్చారు. ఎక్కడా విలువలు, విశ్వసనీయత తగ్గలేదు.

నాడు ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కరెంటు ఛార్జీలు విపరీతంగా పెంచితే, ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాం. దానికి మద్దతు ఇవ్వాలని టీడీపీని కోరినా.. చంద్రబాబు కలిసి రాలేదు. ఆయన అప్పుడు కాంగ్రెస్ పార్టీకి అండగా నిల్చి, నాటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వాన్ని కాపాడారు. అలా అప్పుడు కాంగ్రెస్, టీడీపీ రెండూ కుమ్మక్కయ్యాయి. దాంతో ఆ ప్రభుత్వం గట్టెక్కింది. అలా ఆ రెండు పార్టీలు విలువలు లేని రాజకీయం చేశాయి. రాష్ట్ర విభజన తర్వాత విభజిత ఆంధ్రప్రదేశ్‌లోని 175 నియోజకవర్గాల్లో ఎన్నికలు జరిగితే.. మన పార్టీ నుంచి కొందరు తప్ప, చాలా మంది కొత్తవారు. ఆ ఎన్నికల్లో మన పార్టీ నుంచి 67 మంది ఎమ్మెల్యేలు, 9 మంది ఎంపీలు గెల్చారు. వారిలో 23 మందిని ఎమ్మెల్యేలను, ముగ్గురు ఎంపీలను లాక్కున్నారు. అలా అనైతిక రాజకీయాలు చేశారు. కానీ, ఏం జరిగింది. ఆ తర్వాత 2019లో జరిగిన ఎన్నికల్లో మన పార్టీకి అఖండ విజయం దక్కింది. అదే టీడీపీకి ఆ ఎన్నికల్లో దేవుడు మొట్టికాయ వేశాడు. ఆ ఎన్నికల్లో టీడీపీకి సరిగ్గా 23 ఎమ్మెల్యే సీట్లు, మూడు ఎంపీ సీట్లు మాత్రమే వచ్చాయి. అంటే అంతకు ముందు మన పార్టీ నుంచి ఎంత మందినైతే అనైతికంగా లాక్కున్నారో, ఆ ఎన్నికల్లో ఆ పార్టీకి సరిగ్గా అన్నే సీట్లు వచ్చాయి.ఆ మూడు లక్షణాలు అలవర్చుకోవాలి:

ప్రతిపక్షంలో ఉన్నప్పుడే రాజకీయంగా ఎదుగుతారు. అయితే అందుకు కొన్ని లక్షణాలు అలవర్చుకోవాలి. ఒకటి నిత్యం ప్రజలతో మమేకం కావాలి. ఎప్పుడూ వారికి అందుబాటులో ఉండాలి. అలాగే చిక్కటి చిరునవ్వుతో చక్కగా పలకరించాలి. అందరితోనూ అలాగే వ్యవహరించాలి. ఇంకా ప్రజలకు కష్టం వచ్చినప్పుడు వారితో కలిసి పోరాడాలి. ప్రజల తరపున నిలబడాలి. వారికి తోడుగా



ఉండాలి. ఈ మూడు చేయగలిగితే, ఎవరైనా నాయకుడిగా ఎదుగుతారు.నియోజకవర్గస్థాయి ఇంఛార్జులకు చెబుతున్నాను. ఈరోజు నుంచి మీరు మొదలుపెట్టండి. మీరు పిలుపునిస్తే, కనీసం 2 వేల మంది రావాలి. అలా లేకపోతే, ఆ దిశలో ఇంకా కృషి చేయాలి. నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడిగా ఇది మీ తొలి అడుగు. మీ చివరి అడుగు కనీసం ఎమ్మెల్యే కావాలి. 'ఎదగడం మీ చేతుల్లో ఉంది. మిమ్మల్ని పెంచడం నా చేతుల్లో ఉంది. మీరు పై మూడు గుణాలు పెంచుకోవాలి. ఎప్పటికప్పుడు దాన్ని బేరీజు వేసుకోవాలి. మీకు ఒక విషయం చెబుతున్నా. ఆరు నెలల్లో మీరు దాన్ని సాధించాలి. మీరు పిలుపునిస్తే కనీసం 2 వేల మంది రావాలి. ఇది నియోజకవర్గం ఇంఛార్జులకు ఇస్తున్న టార్గెట్. దీనికి తగ్గట్టుగానే గ్రామ, మండల, మున్సిపాలిటీలు, వార్డు కమిటీలు ఏర్పాటు కావాలి. వాటిలో సమర్థులను నియమించండి.

ఎదగడానికి సిద్ధంగా ఉన్న వారిని పార్టీలోకి తీసుకురండి. అసంఘటిత రంగంలో ఉన్నవారిని సంఘటిత రంగంలోకి తీసుకురావాలి. అలా మీరు పక్కా ప్రణాళికతో పని చేస్తే, చొరవ చూపితే, కృషి చేస్తే మీరు రాజకీయంగా బాగా ఎదుగుతారు. అప్పుడు మీరు ఒక్క పిలుపునిస్తే జనం కదిలి వస్తారు. ఇంకా పార్టీ జిల్లా అధ్యక్షులు. యువజన విభాగం అధ్యక్షుడిగా మీరు పిలుపునిస్తే, కనీసం 5 వేల మంది రావాలి. ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోతే, వెంటనే కమిటీల మీద దృష్టి పెట్టండి.. వాటిని ఏర్పాటు చేయండి. వాటి పనితీరు ఎప్పటికప్పుడు బేరీజు వేయండి. నియోజకవర్గ స్థాయిలో ఉన్న యూత్ అధ్యక్షులకు చేదోడు వాదోడుగా ఉంటూ, సలహాలు ఇస్తూ... వారిని చేయి పట్టుకుని నడిపించండి. మీరు ఎదుగుతారు. అప్పుడు మీరు పిలుపునిస్తే అప్పుడు కేవలం 5 వేలు కాదు. 20 వేల మంది కదిలి వస్తారు. ఇక పార్టీ జోన్ విభాగం అధ్యక్షుడిగా మీరు పిలుపినిస్తే 10 వేల మంది రావాలి. అలా లేకపోతే, ఆ స్థాయికి ఎదగడం కోసం పక్కాగా ప్లాన్‌తో పని చేయండి. పార్టీలో కింది శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తూ ముందుకు నడిపించడం.. మీ కార్యాచరణ కావాలి. అలా మీరు రాజకీయంగా ఎదిగాక, మీరు పిలుపునిస్తే, 10 వేలు కాదు. 40 వేల మంది వస్తారు. మొత్తం ఈ ప్రక్రియ అంతా సజావుగా సాగడం కోసం పార్టీలో కొత్తగా వర్కింగ్ ప్రెసిడెంట్లను నియమిస్తున్నాం. వారు మీకు అండగా ఉంటారు. యువ ఎమ్మెల్యేలు, గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన యువ నాయకులను ఆ పదవుల్లో నియమిస్తాం. ఆర్గనైజేషన్ తెలిసిన వాళ్లు మీకు తోడుగా ఉంటారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కేసులు పెడతారు. అలా కేసులు పెట్టినా ఎదుర్కొనేలా.. పార్టీ మీకు అండగా తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చేందుకు ఎమ్మెల్యేలుగా పోటీ చేసిన యంగ్ అభ్యర్థులను వర్కింగ్ ప్రెసిడెంట్లుగా తీసుకొస్తున్నాం. అంటే వారు పార్టీ జోన్లకు వర్కింగ్ ప్రెసిడెంట్లుగా పని చేస్తారు.

పార్టీలో సంస్థాగతంగా యువజన, మహిళ, విద్యార్థి, రైతు విభాగాలు చాలా బలంగా ఉండాలి. అలాగే ఎస్సీ, బీసీ విభాగాలు కూడా పటిష్టంగా ఉండాలి. అప్పుడు పార్టీ మరింత బలపడుతుంది.మనం ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఇవన్నీ పక్కాగా ఏర్పాటు చేసుకోవచ్చు. అలా అన్ని వ్యవస్థలు ఏర్పడితే, పార్టీ మరింత బలపడుతుంది. ఇంకా ఎదుగుతుంది.ఆర్గనైజేషన్‌లో ఉన్న ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాలో భాగస్వామ్యం కావాలి. ఇది సోషల్ మీడియా యుగం. కాబట్టి మీ ఫోన్ ఒక గన్ వంటిది. అంటే అది ఒక ఆయుధం అన్నమాట. ప్రతి ఒక్కరూ సోషల్ మీడియా ఎక్కౌంట్, యూట్యూబ్, ఎక్స్ పోస్టు.. ఇలా అన్ని మాధ్యమాల్లో మీరు చురుకుగా ఉండాలి. గ్రామస్థాయి వరకు భాగస్వామ్యం కావాలి. మీకు ఎక్కడైనా అన్యాయం జరిగితే, దాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తే, పార్టీలో మా వరకు తెలియడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వైయస్సార్‌సీపీ శ్రేణులందరికీ కూడా ఈ మెసేజ్ వెళ్లాలి. ఎవరికి ఎక్కడ ఏ అన్యాయం జరిగినా పార్టీ మొత్తం తనకు తోడుగా నిలబడే కార్యక్రమం జరగాలి. ఇదీ విజన్. ఈ విజన్‌తో భాగస్వామ్యులు కావాలి. ఇది మీ అందరికీ తెలియాలి.

పార్టీ యువజన విభాగం కార్యాచరణలో ఇది ఆరంభం. తర్వాత జిల్లాల్లో నా పర్యటన ఉంటుంది. ఇంకా పాదయాత్ర కూడా ఉంటుంది. అంటే, ఇక ముందు మనం మళ్లీ మళ్లీ కలుస్తాం. ఇది మనం మమేకం కావడంలో తొలి అడుగు. మీ మీ జిల్లాల్లో మీతో కలిసి ఎక్కువ ప్రయాణించే పరిస్థితులు ఉంటాయి. మన పరిచయాలు ముందు ముందు ఇంకా పెరుగుతాయంటూ, సమావేశంలో వైయస్ జగన్, పార్టీ యువజన విభాగం ప్రతినిధులకు స్ఫూర్తినిచ్చారు. పార్టీ యువజన విభాగం ప్రెసిడెంట్ జక్కంపూడి రాజా, ఆ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## వల్లభనేని వంశీకి నకిలీ పట్టాల కేసులో బెయిల్

మొదటిపేజీ తరువాయి

లక్ష రూపాయల విలువైన రెండు పూచీకత్తులు సమర్పించాలని, వారానికి రెండుసార్లు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో హాజరు కావాలని న్యాయస్థానం షరతులు విధించింది. ఈ కేసుతో కలిపి తనపై నమోదైన మొత్తం 10 కేసుల్లోనూ వంశీకి బెయిల్ లభించినట్లయింది. దీంతో ఆయన జైలు నుంచి విడుదల కావడం ఖాయమని ఆయన వర్గీయులు భావించారు.అయితే, వంశీకి లభించిన బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై రేపు విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. ఒకవైపు కింది కోర్టుల్లో అన్ని కేసుల్లోనూ బెయిల్ లభించినప్పటికీ, మరోవైపు సుప్రీంకోర్టులో ప్రభుత్వ పిటిషన్ విచారణకు రానుండటంతో ఆయన విడుదల ప్రక్రియకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. రేపటి విచారణలో సుప్రీంకోర్టు ఇచ్చే ఆదేశాలపైనే వంశీ విడుదల ఆధారపడి ఉంది.గత ఫిబ్రవరి 13న హైదరాబాద్‌లోని రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మైహోం భుజా అపార్ట్‌మెంట్‌లో వల్లభనేని వంశీని విజయవాడ పటమట పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. కిడ్నాప్, దాడి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ఆరోపణలతో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని పలు సెక్షన్ల కింద ఆయనపై కేసులు నమోదు చేశారు. ఆ తర్వాత ఆయనపై వరుసగా మరికొన్ని కేసులు నమోదయ్యాయి. అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందినప్పటికీ, కోలుకున్న తర్వాత తిరిగి జైలుకే తరలించారు. అప్పటి నుంచి ఆయన బెయిల్ కోసం ప్రయత్నిస్తూ రాగా, తాజాగా అన్ని కేసుల్లోనూ ఊరట లభించింది. అయితే, సుప్రీంకోర్టులో ప్రభుత్వ పిటిషన్ రూపంలో మరో న్యాయపోరాటం ఆయన ముందు నిలిచింది.

## పట్టాభిరామ్ గారి మృతి దిగ్భ్రాంతికి గురి చేసింది

మొదటిపేజీ తరువాయి

మెజీషియన్‌గా, హిప్నాటిస్టుగా, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్‌గా బీవీ పట్టాభిరామ్ ఎనలేని సేవలు అందించారు. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని లోకేశ్ తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు.పట్టాభిరామ్ కేవలం వ్యక్తిత్వ వికాస నిపుణుడిగానే కాకుండా రచయితగానూ విశేష కీర్తిని గడించారు. తెలుగుతో పాటు ఇంగ్లిష్, కన్నడ, తమిళ భాషల్లోనూ ఆయన అనేక పుస్తకాలు రచించారు. ఒత్తిడిని జయించడం, ఆత్మవిశ్వాసం, మానవ సంబంధాలు వంటి అంశాలపై భారత్‌తో పాటు అమెరికా, ఆస్ట్రేలియా, సింగపూర్ వంటి పలు దేశాల్లో వేలాది వర్క్‌షాపులు నిర్వహించి లక్షలాది మందిలో స్ఫూర్తి నింపారు. హిప్నోసిస్‌పై ఆయన చేసిన కృషికి గాను ఫ్లోరిడా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌తో సత్కరించింది.ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా పొందిన ఆయన, సైకాలజీ, ఫిలాసఫీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్లలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే), రాష్ట్ర పోలీసు అకాడమీ, షార్ శ్రీహరికోట, డీఆర్‌డీఎల్, భారత్ డైనమిక్స్, ఎన్ఐఆర్‌డీ సహా అనేక ప్రతిష్ఠాత్మక ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు ఆయన గౌరవ సలహాదారుగా సేవలు అందించారు. ఆయన మృతి వ్యక్తిత్వ వికాస రంగానికి తీరని లోటని పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## లేబర్ కోడ్ లను రద్దు చేయాలని జులై 9న దేశ వ్యాప్త కార్మిక సమ్మెను జయ ప్రదం చేయండి: సిఐటియు




ప్రజా భూమి విశాఖ ప్రతినిధి

లేబర్ కోడ్ లను రద్దు చేయాలని జులై 9 న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మికుల తో హరిపాలెం, అచ్చుతాపురం గ్రామాల్లో గోడపత్రిక విడుదల చేసి సమావేశాలు నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ .రాము ,అచ్చుతాపురం మండల కన్వీనర్ కె .సోము నాయుడు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేయాలని, పని గంటల పెంపు ప్రతిపాదనలు విరమించుకోవాలని కార్మికుల పోరాటాల ద్వారా సాధించిన కార్మిక చట్టాలను యాజమాన్యాలు కి అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్ గా మార్పులు చేసే చర్యలు విరమించాలని , సమాన పనికి సమాన వేతన చట్టం అమలు చేయాలని. కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం దొంగచాటుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ కింద మార్చి యజమానులకు అనుకూలంగా వాటిని అమలు చేయడం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. దీనిని నిరసిస్తూ దేశంలో ఉన్న అన్ని కార్మిక , రైతు సంఘాలు జులై 9 తేదీన దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి. సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ మణికంఠ భవన్ నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు రాజన్న. అప్పలనాయుడు, అచ్చినాయుడు, సూర్యనారాయణ, అప్పలసూరి ,చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## గిరి ప్రదక్షిణ మార్గాన్ని పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



విశాఖ నగరంలో జులై 9వ తేదీన జరగబోవు గిరి ప్రదక్షిణ కు జీవీఎంసీ, సింహాచలం దేవస్థానం సంయుక్తంగా భక్తుల సౌకర్యార్థం నడక మార్గంలో కావలసిన ప్రతిపాదనలను చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జీవీఎంసీ అధికారులు, సింహాచలం దేవస్థానం ఈ ఓ, కార్యనిర్వహక ఇంజనీరు తో కలిసి లుంబిని పార్క్ బీచ్ ప్రాంతం నుండి వెంకోజి పాలెం, సీతమ్మధార, నరసింహ నగర్, మాధవధార మాధవ స్వామి దేవాలయం, నేషనల్ హైవే,ఎన్ ఎస్ టి ఎల్, లక్ష్మీ నగర్ , గోపాలపట్నం , సింహాచలం తొలి పావంచా పరిసరా ప్రాంతాలు, అడవివరం జంక్షన్, ముడసర్లోవ ,విశాలాక్షి నగర్,తెన్నేటి పార్క్ మీదుగా లుంబిని పార్క్ వరకు గిరి ప్రదక్షిణ నడక మార్గాన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో కమిషనర్ విశాఖ నగరంలో జులై 9వ తేదీన అధిక సంఖ్యలో భక్తులు నడక మార్గంలో గిరి ప్రదక్షిణ లో పాల్గొంటున్నందున జీవీఎంసీ, సింహాచలం దేవస్థానం చేపట్టవలసిన మౌలిక వసతులు ఏర్పాటు లపై అధికారులకు పలు సూచనలను చేశారు. ముఖ్యంగా లుంబిని పార్క్ బీచ్ ప్రాంతంలో స్నానపు వసతులను, మరుగుదొడ్లను ఏర్పాటుచేసి ఆ ప్రదేశాలలో వ్యర్థాలు లేకుండా పరిశుభ్రతా చర్యలు చేపట్టాలన్నారు. గిరి ప్రదక్షణ నడక మార్గంలో భక్తుల సౌకర్యార్థమై నరసింహ నగర్ , ఎన్ ఎస్ టి ఎల్ నుండి లక్ష్మీ నగర్ మీదుగా గోపాలపట్నం వరకు, హనుమంత వాక జంక్షన్ వద్ద పూర్తి చేయవలసిన రోడ్ల అభివృద్ధి, విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అవసరమగు విద్యుత్ స్తంభాల మార్పుకు ఏపీ ఈపీడీసీఎల్ వారితో సంప్రదించి పనులను పూర్తి చేయాలని సిసిపి ప్రభాకర్ రావు కు, ఇంజనీరింగ్ అధికారులకు కమిషనర్ ఆదేశించారు. నడక మార్గంలో పారిశుద్ధ్య కార్మికులతో పారిశుద్ధ్య పనులు నిర్విరామంగా జరపాలని , అవసరమగు మరుగుదొడ్లను, వైద్య శిబిరాలను, త్రాగునీటిని ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ కు, పర్యవేక్షక ఇంజనీర్ కె.వి.ఎన్ రవి ను కమిషనర్ ఆదేశించారు.గిరి ప్రదక్షిణ భక్తుల నడకమార్గానికి సంబంధించి జీవీఎంసీ అవసరమగు చోట్ల మౌలిక సదుపాయాలను ఏర్పాటును చేస్తుందని, మిగిలిన అవసరమగు సదుపాయాలను, ఏర్పాట్లను సింహాచలం దేవస్థానం ఏర్పాటు చేయాలని, అందుకు సంబంధించి జీవీఎంసీ అధికారుల సమన్వయంతో ప్రణాళికలను, ప్రతిపాదనలను చేపట్టాలని సింహాచలం దేవస్థానం ఆలయ కార్యనిర్వాహణాధికారి వి. త్రినాధరావుకు , కార్యనిర్వాహక ఇంజనీర్ సి హెచ్.వి.రమణకు కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్లు కె. శివప్రసాద్, బి. రాము, బి. హేమావతి, పర్యవేక్షక ఇంజనీర్లు పి వి వి సత్యనారాయణ రాజు,సంపత్ కుమార్ , కె.శ్రీనివాసరావు, సిపి మీనా కుమారి, డిసిపిలు ,ఏసిపిలు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయక వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు వైద్య పరీక్షలకు ఏర్పాట్లు- నేడో రేపో 50% స్కూల్ ఫీజు రాయతీ

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి



విశాఖపట్నం జిల్లా జర్నలిస్టులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటుగా వారి పిల్లలకు స్కూల్ ఫీజుల్లో 50%రాయితీ కూడా ఇవ్వడం జరుగుతుంది అని జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ తెలిపారు. ఇటీవల జరిగిన యోగాంధ్ర కార్యక్రమం దిగ్విజయం అయిన సందర్భంగా జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టు నాయకులు, జర్నలిస్టులు మంగళవారం కలెక్టర్ కలెక్టరు హరేంద్ర ప్రసాద్ ను శాలువ, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించి సింహాద్రి అప్పన్న చిత్ర పటాన్ని బహుకరించారు. ఈ సందర్బంగా జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖ జిల్లా ప్రెసిడెంట్ పోతుమహంతి నారాయణ లు కలెక్టర్ తో మాట్లాడుతూ జర్నలిస్ట్ ల పిల్లలకు స్కూల్ ఫీజు రాయితీ కల్పించాలని ఇప్పటికే వినతి పత్రము అందించామని కలెక్టర్ కు వివరించగా ఫీజు రాయితీ కల్పించడానికి తగిన ఆదేశాలు ఇచ్చామన్నారు,, నేడో రేపో జిల్లా విద్యా శాఖ ద్వారా ఉత్తర్వులు జారీ చేస్తామని కలెక్టర్ చెప్పారు ఈ కార్యక్రమం లో జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి,ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పీ నారాయణ్,జీ శ్రీనివాస రావు,బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ కార్యదర్శి కింతాడ మదన్,స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీఎస్.జగన్మోహన్,కార్యనిర్వాహక సభ్యుడు అరుణ్ కుమార్,సభ్యుడు రమణ మూర్తి,ఫెడరేషన్ నగేష్ బాబు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో నిందితుడికి 14 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

### లక్ష 40వేల రూపాయలు జరిమానా..



ప్రజా భూమి ప్రతినిధి నర్సీపట్నం

గంజాయి కేసులో నిందితుడు నెల్ల తేజమూర్తికి 14 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1,40 వేల రూపాయలు జరిమానా విధిస్తూ విశాఖపట్నం మెట్రోపాలిటన్ ఫస్ట్ అదనపు జిల్లా కోర్టు తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. జరిమానా చెల్లించకపోతే మరో 6 నెలల సాధారణ జైలు శిక్ష విధించబడుతుంది. పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు, బిడి కాలనీ కి చెందిన నెల్ల తేజోమూర్తి ప్రస్తుతం పెద్దఉప్పలం గ్రామం, ఎస్.రాయవరం మండలం, అనకాపల్లి జిల్లాలో వుంటున్నాడు. 2019 ఫిబ్రవరి 3న మధ్యాహ్నం 2:30 గంటలకు యలమంచిలి టౌన్ పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు ఎస్ఐ జి.నారాయణరావు సారథ్యంలో పోలీసులు ఎన్హెచ్-16 వద్ద బిపిసిఎల్ పెట్రోల్ బంక్ సమీపంలో వాహన తనిఖీ నిర్వహించారు. ఈ సమయంలో తుని నుండి అనకాపల్లి వైపు వస్తున్న ఐచర్ వ్యాన్ (ఏపీ 31టీడబ్ల్యూ 7888) ను ఆపి తనిఖీ చేసిన సమయంలో, వాహనంలో ఐదు తెల్ల మూటల్లో 200 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించి, కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపారు. దర్యాప్తును పూర్తి చేసిన తరువాత, అప్పటి సీఐ వి.నారాయణరావు అభియోగపత్రాన్ని న్యాయస్థానంలో దాఖలు చేశారు. ఈ కేసుకు ఫిర్యాదుదారు కెకెవి విజయనాథ్ సీఐ, యలమంచిలి టౌన్ పోలీస్ స్టేషన్. కేసు విచారణ అనంతరం, న్యాయమూర్తి ఎం.వెంకటరమణ 14 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1,40,000 రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. జరిమానా చెల్లించకపోతే మరో 6 నెలల సాధారణ జైలు శిక్ష విధించనున్నట్లు తెలిపారు. ఈ కేసులో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జిఎస్ఎన్వి ప్రసాదరావు సమర్థవంతంగా వాదనలు వినిపించగా, కోర్టు మానిటరింగ్ సెల్, దర్యాప్తు బృందం సమన్వయంతో న్యాయస్థానంలో సాక్షులను సమయానికి హాజరుచేయడం ద్వారా నిందితుడికి శిక్ష పడేలా చేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అభినందించారు.

## ముగిసిన మొదటి విడత కౌన్సెలింగ్ ప్రక్రియ

### - 1010 సీట్లకు గాను 878 మంది కి ప్రవేశాలు

### - త్వరలో రెండవ జాబితా విడుదల






ప్రజాభూమి, వేంపల్లె

ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిబుల్ ఐటీలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి మొదటి విడత కౌన్సిలింగ్ ప్రక్రియ పూర్తయినట్లు డైరెక్టర్ ఏవీఎస్ కుమారస్వామి గుప్తా పేర్కొన్నారు. రెండు రోజులపాటు నిర్వహించిన కౌన్సిలింగ్ ప్రక్రియలో భాగంగా 1010 సీట్లకు సంబంధించి అభ్యర్థులకు కాల్ లెటర్లు పంపగా 878 మంది విద్యార్థులు హాజరై ప్రవేశాలు పొందారు. విద్యార్థులకు ఎటువంటి అంతరాయాలు లేకుండా కౌన్సిలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించారు. పకడ్బందీగా అధికారులు కౌన్సిలింగ్ పక్రియను నిర్వహించడంతో సంతోషం వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లా సుండుపల్లి గ్రామానికి చెందిన అంచల శ్రీధర్ అనే విద్యార్థి కౌన్సిలింగ్ కు వచ్చారు. అయితే ఆ విద్యార్థి ఇటీవలే ప్రమాదానికి గురై నడవలేని స్థితిలో క్యాంపస్ లోని గ్రంథాలయం వద్ద ఉండడం గమనించిన డైరెక్టర్ కుమార స్వామి గుప్తా ఆ విద్యార్థితో మాట్లాడి అక్కడే కూర్చోబెట్టి స్వయంగా కౌన్సిలింగ్ ప్రక్రియను పూర్తి చేసి విద్యార్థికి ప్రవేశపత్రాన్ని అందజేశారు. దీంతో ఆ విద్యార్థి తండ్రి శ్రీరాములు డైరెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. త్వరలో రెండవ జాబితా విడుదల చేయనున్నట్లు డైరెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి రవికుమార్, డీన్ అకాడమిక్ డాక్టర్. రమేష్ కైలాష్, ఫైనాన్స్ అధికారి కోటేశ్వరి, ఈబిఎస్ కోఆర్డినేటర్ సుధాకర్ రెడ్, సాఫ్ట్వేర్ ఇంజనీర్లు లింగమూర్తి, జ్ఞాన వెంకట్, అసోసియేట్ డీన్స్ రాఘవరెడ్డి, రఫీ, నవీన్, క్యాంపస్ మెయింటెన్స్ ఇన్చార్జి పవన్ కుమార్, పిఎస్ఈఎం కోఆర్డినేటర్ శ్రీకాంత్ రెడ్డి, పిఆర్ఓ. తిరుపతి రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్. డాక్టర్ దీప్తి, బిన్నీ, కోనప్ప, భాస్కరయ్య, మహేంద్ర, కార్తీక్, తదితర అధ్యాపక మరియు అధ్యాపకేతరులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైద్యులు ప్రజలకు పునర్జన్మని ఇస్తారు

### రోటరీ క్లబ్ అధ్యక్షులు నాగభూషణం

ప్రజా భూమి దర్మవరం ప్రతినిధి



వైద్యులు ప్రజలకు చక్కటి ఆరోగ్యాన్ని ఇవ్వడంతో పాటు పునర్జన్మాన్ని కూడా ఇస్తారు అని రోటరీ క్లబ్ అధ్యక్షుడు నాగభూషణం, కార్యదర్శి విజయభాస్కర్, కోశాధికారి నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులను వారు ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తిపేంద్ర నాయక్,డాక్టర్ మాధవి,వైద్యులు సిబ్బంది తరపున వారు రోటరీ క్లబ్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు అని తెలియజేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ వారు మాట్లాడుతూ, రోగాన్నిబట్టి చక్కటి వైద్య చికిత్సలతో పాటు ఉచితంగా మందులను ఇస్తూ వారి ఆరోగ్యం కొరకు సేవలు చేయడం మరుపు రానివని తెలిపారు. వైద్యం అంటే వృత్తిగా కాకుండా ప్రాణం నిలిపే బాధ్యతగా భావించే వైద్యుల యొక్క రుణం ఎవ్వరు తీర్చలేనిది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రత్నశేఖర్ రెడ్డి, గట్టు హరినాథ్, మనోహర్ గుప్తా, కృష్ణమూర్తి, పెద్దారెడ్డి , జయ సింహ,రామకృష్ణ, శివయ్య, శ్రీనివాసులు, చందా జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుల సేవలు వెలకట్టలేనివి

### ఇన్నర్ వీల్ క్లబ్ కార్యదర్శి లక్ష్మి




ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి




వైద్యుల సేవలు వెలకట్టలేనివని, రోగులకు వైద్యమును అందించుటలో వారికి వారే సాటి అని ఇన్నర్ వీల్ క్లబ్ కార్యదర్శి లక్ష్మి, కోశాధికారి రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో జాతీయ వైద్యుల దినోత్సవ కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత ఆసుపత్రిలో కేక్ కట్ చేసి,ప్రభుత్వ ఆసుపత్రిలోని 15 మంది వైద్యులను ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం క్లబ్ తరఫున గిఫ్ట్ లను కూడా అందజేశారు. అనంతరం ఇన్నర్ వీల్ క్లబ్ వారు మాట్లాడుతూ, భగవంతుని తర్వాత వైద్యున్ని దైవంతో సమానంగా ప్రజలు తరతరాలుగా చూడటం జరుగుతోందని తెలిపారు. వైద్యం అంటే వృత్తిగా కాకుండా ప్రాణం నిలిపే బాధ్యతగా నేడు వైద్యులు తమ విధులను నిర్వర్తిస్తున్నారని తెలిపారు. ఆరోగ్యపరమైన సమస్యలతో వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించి స్వస్థత కలిగించేందుకు వైద్యులు ఎంతో తపించడం జరుగుతుందని తెలిపారు. క్లిష్టమైన అనారోగ్య సమస్యలతో ఉన్న రోగులకు సైతం పునర్జన్మ ఇచ్చేందుకు ఆసుపత్రి బల్లపై చిన్నపాటి ఉద్యమే చేసి శభాష్ అనిపించుకునే సత్తా కేవలం వైద్యులకు మాత్రమే ఉంది అని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తీపేంద్ర నాయక్, డాక్టర్ మాధవి తో పాటు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తరపున ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు అంబిక ,ఆదిలక్ష్మి, మానస, సునీత తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సేవలను గుర్తించాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణ సుందరీకరణ కోసం పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలను గుర్తించాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ సూచించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు మేస్త్రీ గా బాధ్యతలు నిర్వహిస్తున్న అక్కులప్ప, పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న నరసమ్మల పదవీ విరమణ సందర్భంగా మంగళవారం పబ్లిక్ హెల్త్ వర్కర్స్ యూనియన్ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ సన్మానంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ మాట్లాడుతూ, మున్సిపల్ కార్యాలయంలో, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చేసిన సేవలను దృష్టిలో ఉంచుకోవాలని తెలిపారు. పదవీ విరమణ అనంతరం ఆయా ఉద్యోగుల శేష జీవితం సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగా పదవీ విరమణ చేసిన ఆయా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సతీష్ కుమార్, ఎమ్.హెచ్.ఓ. శోభన్ రెడ్డి, శానిటరీ ఇన్స్ పెక్టర్లు శంకర్, నిజాముద్దీన్, టీ.ఓ. ఆనంద రాజు, మునిసిపల్ పబ్లిక్ హెల్త్ వర్కర్స్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షునికి అభినందనలు తెలిపిన బిజెపి నాయకుడు డోలా రాజారెడ్డి

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



బిజెపి పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా పివిఎన్ మాధవ్ ఏకగ్రీవంగా ఎంపికైన సందర్భంగా, ధర్మవరం బిజెపి నాయకుడు డోల రాజారెడ్డి స్వయంగా వారి వద్దకు వెళ్లి గౌరవ మర్యాదగా కలిసి హృదయపూర్వక అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డోలా రాజారెడ్డి మాట్లాడుతూ,మీ నాయకత్వంలో బిజెపి పార్టీ మరింత బలోపేతం కావాలని, ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కోసం మీరు చేసే కృషి విజయవంతం కావాలని వారు కోరుకున్నారు. అనంతరం మాధవ్ డోలా రాజారెడ్డిని ఆప్యాయంగా ఆలింగణం చేసుకున్నారు.

## ప్రజలందరికీ ఆరోగ్యాన్ని ఇవ్వడమే మా లక్ష్యం

### ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ తిపేంద్ర నాయక్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



పట్టణ,గ్రామీణ ప్రాంత ప్రజలందరి ఆరోగ్యమే మా లక్ష్యము అని ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ తిపేంద్ర నాయక్, సివిల్ సర్జన్ గైనకాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ మాధవి తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సమావేశ కార్యాలయంలో వైద్యులు, సిబ్బంది సమక్షంలో కేకును కట్ చేసి శుభాకాంక్షలు అని తెలియజేశారు. అనంతరం డాక్టర్ తిపేంద్ర నాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల జబ్బులకు సకాలంలో వైద్య చికిత్సలను అందించి ఉచితంగా మందులను కూడా పంపిణీ చేస్తున్నామని, అన్ని రకాల పరీక్షలు కూడా ఉచితంగా చేస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ ఏ సమయంలోనైనా తమ జబ్బు ను తెలిపితే డాక్టర్లచే వైద్య చికిత్సలు అందించబడును అని తెలిపారు. కరోనా సమయంలో కూడా రాష్ట్రవ్యాప్తంగా వైద్యులు,సిబ్బంది తమ ప్రాణాన్ని సైతం ఫణంగా పెట్టి ప్రజలకు సేవలు అందించడం మాకెంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. వైద్యులు చెప్పే ఆరోగ్య సూత్రాలను ప్రజలు పాటించినప్పుడు చక్కటి ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. రోగులకు సేవకులుగా పనిచేస్తున్నామని, రోగ నిర్ధారణతో పాటు వైద్య చికిత్సలను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఆరోగ్యంతో పాటు శ్రేయస్సు కూడా ముఖ్యమని తెలిపారు. అనంతరం డాక్టర్ బిధాన్ చంద్ర రాయికు నివాళులర్పించారు. వీరు ప్రజా ఆరోగ్య సంరక్షణలో మార్గదర్శకుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలోనే ఎక్కువ మొత్తంలో పెన్షన్లను అర్హులకు పెద్ద ఎత్తున పంపిణీ - కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి కొవ్వూరు



జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి జిల్లా ప్రజలు తరపున హృదయపూర్వక నమస్కారములు తెలియ చేశారు. 2047 నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతతో రూపొందించిన పది సూత్రాల విజన్ డాక్యుమెంట్లో, పేదరిక నిర్మూలనకు ప్రధాన స్థానం ఇవ్వడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. పేదరిక నిర్మూలన అంటే అభివృద్ధి అనేది కేవలం ఆర్థిక సూచీల పెరుగుదల మాత్రమే కాదని, ప్రజల జీవనశైలిలో మార్పు తీసుకురావడం అన్నది ముఖ్యమంత్రి ఆశయం అన్నారు. ప్రజల జీవితాలను మార్చే దిశగా.. నేడు ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. అందులో భాగంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం ద్వారా ఈ రోజున పేదలకు పింఛన్లు అందజేయడానికి మరియు సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మంది ధనికులు అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను దత్తత తీసుకొని వారికి మార్గనిర్దేశం చేసి బంగారు కుటుంబాలు గా తీర్చిదిద్దేలా వినూత్నమైన %ూ%4 పథకం రూపొందించినట్లు తెలిపారు. జిల్లాలో, కొవ్వూరు నియోజక వర్గం, తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు అమలు వివరాలు తెలియ చేశారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇస్తున్న పింఛన్ల ఆర్థిక భరోసా మరో ఏ రాష్ట్రంలో లేదన్నారు. వితంతువులకు, వృద్ధులకు ఇతర వర్గాల వారికి ?4,000 , విభిన్న ప్రతిభావంతులకు ?.6000, దీర్ఘకాలిక వ్యాధితో బాధపడే వారికి 10000, మంచం పై ఉండి కథలు లేని స్థితిలో ఉన్న వారికి 15000 అందిస్తున్నట్లు తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాలో 2,35, 841 మందికి 102 కోట్ల పైగా ప్రతి నెలా ఒకటవ తేదీన ఇవ్వడం జరుగుతోందని పేర్కొన్నారు. అనంతరం మలకపల్లి కార్యదర్శి సిహెచ్ శ్రీనివాస్ రావు ప్రగతి నివేదిక వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కందుల దుర్గేష్, నిమ్మల రామా నాయుడు, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ రాపాక రాజేశ్వరీ పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు నాయుడుకి సాదర స్వాగతం పలికిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



ప్రజా భూమి, జీలుగుమిల్లి

తాళ్ళపూడి మండలం, మలకపల్లి గ్రామ సభ మరియు పింఛన్ల పంపిణీ కార్యక్రమాల కోసం విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మధురపూడి విమానాశ్రయంలో పుష్పగుచ్ఛంతో సాదర స్వాగతం పలికిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారులు, జిల్లా యంత్రాంగం సీఎం కి స్వాగతం పలికారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజా భూమి, కామవరపుకోట





కామవరపుకోట గ్రామంలో వేంచేసి ఉన్న సుబ్రహ్మణ్యస్వామి వారి స్కంధషష్ఠి సందర్భంగా విశేష పూజలు.తెలుగు పంచాంగం ప్రకారం, ప్రతి మాసంలో శుక్ల పక్షంలో వచ్చే షష్ఠి తిథి నాడు స్కంద షష్ఠి వేళ కార్తీకేయుడిని స్మరించుకుంటూ ఉపవాస దీక్ష చేస్తారు అని శ్రీనివాసచార్యులు అన్నారు. శివ పార్వతుల రెండో కుమారుడైన సుబ్రహ్మణ్యుడిని కుమార స్వామి, షణ్ముఖ, స్కంద, కార్తీకేయ అనే పేర్లతో పిలుస్తారు. అందుకే ఈ పవిత్రమైన రోజున ఉపవాస దీక్షకు అనుకూల సమయంగా పరిగణిస్తారు. ఈ పర్వదినాన కార్తీకేయుడికి ప్రత్యేక పూజలు చేసి, సంతానం కోసం, పిల్లల క్షేమం కోసం, సుఖ సంతోషాల కోసం, తమ కోరికలు నెరవేరడం కోసం, గ్రహాల దోషాల నివారణ కోసం షష్ఠి ఉపవాసంతో పాటు కొన్ని పరిహారాలను పాటిస్తారు.

## వృద్ధులకు వికలాంగులకు పెన్షన్లు పంపిణీ చేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

ప్రజా భూమి, జీలుగుమిల్లి



కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ప్రతి నెల 1వ తేదీన పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు.మంగళవారం జీలుగుమిల్లి మండల లోని బర్రింకలపాడు గ్రామంలో లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ముఖం లో చిరునవ్వు చూడాలని ,వారి ఆర్థిక ఇబ్బందులు గట్టేకించాలనే ఉద్దేశంతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు.వితంతు, వృద్ధాప్య,దివ్యాంగులకు ఆర్థిక బరోసా ఉండేలా ఫించన్లు పెంచినట్లు ఆ సొమ్ము మొత్తాన్ని సకాలంలో వారికి అందించి ముఖ్యమంత్రి చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన మాట నిలబెట్టుకున్నారని అన్నారు,పేదల పట్ల నిబద్ధత గా వారికి అన్ని విధాల అండగా ఉండే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు.

## రానున్న వరదల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



ఈ ఏడాది రానున్న వరదల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, పునరావాస కేంద్రాల్లో నిర్వాసితులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక రేఖపల్లి ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరం వద్ద రానున్న వరదల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో వరదలను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరుల సలహాలు సూచనలను తెలుసుకున్నారు. వరదలు రాకముందే వరద పునరావాస కేంద్రాల్లో జంగిల్ క్లియరెన్స్, బ్లీచింగ్ చల్లించటం, త్రాగునీటి సౌకర్యం కల్పించటం, శ్రీరామగిరి కొండ పైన మరుగుదొడ్ల ఏర్పాటుకు, కొట్టుడు పంపులు ఏర్పాటుకు సంబంధిత అధికారులకు పీవో సూచనలు చేశారు. అనంతరం పీవో వరదలకు రహదారుల పైకి వరదనీరు ప్రవహించే శ్రీరామగిరి, సీతంపేట ప్రదేశాలను ఆయన పరిశీలించారు. ఈకార్యక్రమంలో డివిజన్ మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాడు లోకేష్ చెప్పారు కదా ! స్మార్ట్ మీటర్లు బద్దలు కొట్టండిఅని

### ఈ నెల 5 వ తేదీన జరిగే ధర్నా ను జయప్రదం చేయండి

### రాజమహేంద్రవరం నగరం లో అదానీ సిబ్బంది తిరుగుతున్నారు.

### కాంట్రాక్టు ఉద్యోగులు ఇంటర్వ్యూ లు జరుగుతున్నాయి తస్మాత్ జాగ్రత

### రాజమండ్రి నగర ప్రజలకు సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధుపిలుపు

### మోడీ ,ఆదాని ,శిరిడి సాయి మెప్పు కోసం స్మార్ట్ మీటర్ల

ప్రజా భూమి ప్రతినిధి
రాజమహేంద్రవరం



గత వైసిపి ప్రభుత్వం లో స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నప్పుడు ఆనాడు లోకేష్ స్మార్ట్ మీటర్ బిగిస్తే బద్దలు కొట్టాలని ఆయన పిలుపునిచ్చారని ఆయన పిలుపు ను స్ఫూర్తి గా తీసుకుని నేడు రాజమండ్రిలో స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని వాటిని బద్దలు కొట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో సమావేశం జరిగింది ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పాల్గొన్నారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల గొంతు కోయడానికి ఆదాని శిరిడి సాయి కంపెనీలను లాభపేక్ష కోసం స్మార్ట్ మీటర్లు అమరుస్తున్నారని ఆయన విమర్శించారు

మంగళవారం ఉదయం రాజమండ్రి పరిసరాల పాత్రల్లో అదానీ సిబ్బంది ఆయా ప్రాంతాల ఇళ్లలకు వెళ్లి స్మార్ట్ మీటర్లు బిగించకపోతే కరెంటు కట్ చేస్తామని బెదిరిస్తున్నారని అలాంటివి మానుకోవాలని ఆయన కోరారు.గతంలో టిడిపి బిజెపి జనసేన స్మార్ట్ మీటర్లను తీవ్రంగా వ్యతిరేకించాయని ఆయన గుర్తు చేశారు ఒక్కొక్క స్మార్ట్ మీటరుకు 12 వేలు నుండి 18 వేల వరకు ఖర్చు అవుతుందని ఈ ఖర్చును ప్రతి నెల ఇచ్చే విద్యుత్ బిల్లులో కలుపుతారని మధు తెలిపారు వినియోగదారులపై ఏడాదికి 50 కోట్ల భారం పడుతుందన్నారు ఈ మీటర్ల బిగింపును ప్రజలు ప్రతిఘటించాలని ఇంటికి వచ్చే ఆదాని సిబ్బందిని వెనక్కి పంపాలని మధు పిలుపునిచ్చారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పయ్యావుల కేశవ్ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్మార్ట్ మీటర్ల పై కోర్టులో కేసులు వేశారని ఆయన గుర్తు చేశారు బీజేపీ ద్వంద వైఖరి మానుకోవాలని స్మార్ట్ మీటర్ల అంశంపై తను అధికారంలో లేని రాష్ట్రాలలో స్మార్ట్ మీటర్లు వ్యతిరేకంగా ఉద్యమిస్తుందని అధికారంలో ఉన్న రాష్ట్రంలో మోడీ మెప్పు కోసం అమలు చేస్తుందని ఆయన తెలిపారుస్మార్ట్ మీటర్ల కి వ్యతిరేకంగా 5 న జరిగే ధర్నాకు రాజమండ్రి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొవాలని పిలుపునిచ్చారు

ఇంకా ఈ సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి వి కొండలరావు టౌన్ కమిటీ సభ్యులు పి లావణ్య చింతలపూడి సునీల్ పి త్రిమూర్తులు పాల్గొన్నారు.

## సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టండి..

### అధికారులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆదేశం..

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.



ప్రజల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అధికారులు ఆదేశించారు. ఏలూరు శాంతినగర్ లోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రజా దర్బార్ నిర్వహించారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజల నుంచి ఎంపీ మహేష్ కుమార్ అర్జీలు స్వీకరించారు. పలువురు వ్యక్తిగత, సామాజిక సమస్యల పరిష్కారం కోరుతూ ఎంపీ మహేష్ కుమార్ కు వినతి పత్రాలు అందజేశారు. ప్రజలు చెబుతున్న సమస్యలను ఎంపీ మహేష్ కుమార్ సావధానంగా విని, కొన్నింటికి అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించారు. గ్రామాల్లో నెలకొన్న సామాజిక సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధుల మంజూరుకు అంచనాలు రూపొందించి ప్రతిపాదనల నివేదికలు సిద్ధం చేయాలని ఎంపీ మహేష్ కుమార్ అధికారులకు సూచించారు. ప్రజలు తనకు అర్జీల రూపంలో సమర్పించిన సమస్యలను పరిష్కరించిన అనంతరం వాటి నివేదికలను తనకు సమర్పించాలని ఎంపీ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. అలాగే తాను పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనే సందర్భాల్లో తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగంలో అర్జీలు అందజేయాలని ఎంపీ మహేష్ కుమార్ ప్రజలకు సూచించారు. అనంతరం ఎంపీ మహేష్ కుమార్ మాట్లాడుతూ వర్షాకాలం నేపధ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య మెరుగుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వర్షాలకు తాగునీటి పైపులైన్లలోకి మురుగు చేరి కలుషితం అయ్యే అవకాశం ఉన్నందున తాగునీటిని క్లోరినేషన్ చేసి ప్రజలకు సరఫరా చేయాలని అధికారులకు సూచించారు

## పెన్షన్ సొమ్ములు పంపిణీ చేస్తూ పారదర్శకత్వకు కొత్త నిర్వచనం చూపుతున్నాం :

### ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ఏలూరు ప్రతినిది



గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క ప్రజాప్రతినిధి అయినా లబ్దిదారులకు స్వయంగా ఇంటికెళ్ళి పెన్షన్ సొమ్ములు పంపిణీ చేశారా అని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం సుపరిపాలనే ధ్యేయంగా ముందుకెళ్తోందని, దీనిలో భాగంగానే స్వయంగా తామే పెన్షన్ సొమ్ములు పంపిణీ చేస్తూ పారదర్శకతకు కొత్త నిర్వచనం చూపుతున్నామని వెల్లడించారు. ఏలూరులోని 20వ డివిజన్లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి,,, ఏపిఎస్ ఆర్టీసి విజయవాడ జోన్ – 2 ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడుతో కలిసి లబ్దిదారులకు పెన్షన్ సొమ్ములను పంపిణీ చేశారు. ఈక్రమంలో డివిజన్లోని అర్హుల ఇంటికి స్వయంగా వెళ్ళిన ఎమ్మెల్యే చంటి,,, వారి సమస్యలను సైతం అడిగి తెలుసుకున్నారు. పరిష్కారమార్గాలు చూపుతానని వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ రాష్ట్రంలో సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా నిర్వహిస్తున్నామన్నారు. ప్రతినెలా 1వ తేదీనే పెన్షన్ సొమ్ములను లబ్దిదారులకు పంపిణీ చేయడంతో పాటూ వారికి పూర్తిస్థాయిలో భరోసా కల్పించేందుకే ఒక్కోనెల ఒక్కో డివిజన్లో పర్యటిస్తూ, లబ్దిదారులతో మమేకమ వుతున్నామని, వారి సమస్యలను తెలుసుకుంటూ వస్తున్నామని తెలిపారు. మహోన్నత లక్ష్యంతో కూటమి ప్రభుత్వాధినేతలు అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యంగా పాటుపడుతున్నారని ఎమ్మెల్యే చంటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏలూరు ఎఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్ధసారధి, ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎ. భానుప్రతాప్, కో – ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్నానికే 91 శాతం ఎన్టీఆర్ భరోసా పించన్లు పంపిణి..

### పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించి, పింఛన్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



ప్రభుత్వం మంచి లక్ష్యంతో అందిస్తున్న ఎన్.టి.ఆర్. భరోసా పించన్లు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. మంగళవారం ఏలూరు నగరంలో ఎన్.టి.ఆర్. భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పరిశీలించి నగరంలో లబ్దిదారులకు పింఛన్లు అందజేశారు. పించనుదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలను, కుటుంబ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, వ్యాధిగ్రస్థులకు ప్రభుత్వం పింఛన్లను పెద్దమొత్తంలో పెంచి అండగా నిలిచిందని లబ్దిదారులకు వివరించారు. జూలై మాసపు ఎన్.టి.ఆర్. భరోసా పించన్లు అందించే క్రమంలో జిల్లాలో ఉన్న 2,58,098 మంది పించను దారులకు ప్రభుత్వం రూ. 112.72 కోట్లు విడుదల చేసిందన్నారు. మంగళవారం మధ్యాహ్నం నాటికే 2,34,760 మంది పించనుదారులకు రూ. 102.16 కోట్లు (91శాతం) పంపిణీ చేయడం జరిగిందన్నారు. పింఛన్ల పంపిణీకి 5,292 మంది సిబ్బంది ఉదయం 7.00 గంటల నుంచే పింఛన్ల పంపిణీ చేపట్టారన్నారు. జూలై 1వ తేదీన పింఛన్లు ఏదైనా కారణం చేత తీసుకోని వారికి జూలై 2వ తేదీ బుధవారం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వీరి వెంట ఏలూరు తహశీల్దారు గాయత్రీ, ఎస్సీ మాల ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, స్థానిక టి డి పి నాయకులు, గుడిపూడి రవి బాబు, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి

.కూటమి ప్రభుత్వం సంవత్సరంపాలన లో జరిగిన అభివృద్ధి,సంక్షేమంతో పాటు రాష్ట్ర ప్రజలు ఎంతో ప్రశాంతమైన జీవనం కొనసాగిస్తున్నారని సుపరిపాలన లో తొలిఅడుగు కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికివెళ్లి జరిగిన అభివృద్ధి,పొందిన సంక్షేమాన్ని పాంప్లెట్లు ద్వారా తెలియజేస్తూ. సమస్యలను యాప్ ద్వారా నమోదు చేసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపుమేరకు. రేపటి నుండి నెల రోజులపాటు జరుగు సుపరిపాలన లో తొలిఅడుగు కార్యక్రమం విజయవంతం చేయాలని ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య పిలుపునిచ్చారు. స్థానిక ఆమీనపేట లో ఉన్న జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన ఏలూరు నియోజకవర్గ



తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య తో పాటు నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు కలసి పాల్గొన్నారు .

## ప్రభుత్వ పథకాల అమలులో ఎక్కడైనా ఎవరైనా నిర్లక్ష్యం అవినీతి అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించం

### దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా గత ఐదేళ్ల వైసిపి పాలనలో వైసీపీ అవినీతి నాయకుల వల్ల విధ్వంసానికి గురైన దెందులూరు నియోజకవర్గంలోని ప్రజల జీవితాలను, గ్రామాలను తిరిగి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ముందడుగు వేసేలా వికసిత గ్రామాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పాలన కొనసాగిస్తున్నామని, ప్రభుత్వ పథకాల అమలులో ఎక్కడైనా ఎవరైనా నిర్లక్ష్యం, అవినీతి, అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించమని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.పెదవేగి మండలం పినకడిమి గ్రామంలో మంగళవారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందుకుంటున్న లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి వారికి పెన్షన్లు అందించడం జరిగింది. అదేవిధంగా గ్రామంలోని రోడ్లు డ్రెయిన్లు పరిస్థితులను స్వయంగా పరిశీలించి వాటికి సంబంధించిన అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేసేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు అందిస్తున్న భోజనం పథకాన్ని ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న వంటకాల స్వచ్ఛతను నాణ్యతను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మమేకమయ్యారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు మెరుగైన పాలన అందించాలని లక్ష్యంతో కృషి చేస్తుందని, అందుకోసం ఏర్పాటు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ఎవరైనా సరే నిర్లక్ష్యం చూపిన అవినీతికి తావిచ్చిన వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని, ప్రజలకు మెరుగైన పారదర్శక పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలియజేశారు.



## సామర్లకోట లో ఘనంగా కుమార షష్టి పూజలు

ప్రజాభూమి ,సామర్లకోట,:

పంచారామ క్షేత్రమైన సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వర ఆలయంలో మంగళవారం శ్రీ కుమార షష్ఠి పూజలను ఘనంగా నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి బళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో స్కంద షష్ఠి సందర్భముగా ఆలయం లోని కుమారస్వామికి ఉదయం 8 గంటల నుండి దేవస్థానం అర్చకులు, వేద పండితులచే పంచామృత అభిషేకములు అనంతరం విశిష్ట అలంకరణ పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రత్యేక దర్శనం ప్రసాద్ వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ పూజల్లో ఆలయ అర్చకులు, వేద పండితులు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

ప్రజా భూమి జగ్గంపేట




జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వైద్య దినోత్సవం సందర్భంగా జగ్గంపేట కొంగులరాయి చెట్టు వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ విజయలక్ష్మి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు రూపవతి పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు పలు సూచనలు చేశారు. 0 నుంచి 8 సంవత్సరాల మధ్యలో ఉన్న బాలికలు ఎలా ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలో తెలిపారు. అదేవిధంగా 8 సంవత్సరాల నుంచి పై వారు ప్రతి నెల ఇబ్బందులు ఎదుర్కొనే వారికి పలు సూచనలు జాగ్రత్తలు తెలిపారు. అదేవిధంగా స్త్రీ సంబంధిత వ్యాధుల గురించి అవగాహన తెలిపారు. అదేవిధంగా డాక్టర్ బి రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ దృష్ట్యా ప్రజలందరూ పలు జాగ్రత్తలు తీసుకోవాలని , వేడిగా ఉండే పదార్థాలు మాత్రమే తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏపీ వి రాజేంద్రకుమార్ , పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగారావు , తుమ్మలపల్లి ప్రభాకర్ , విద్యార్థులు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ స్ఫూర్తి తో డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం

## - తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యం లో ప్రతీ మంగళవారం నిర్వహణ

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట పట్టణం స్థానిక పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో జగ్గంపేట జనసేన ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారు. ఈ రోజు అన్నదానం కార్యక్రమం ని జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతు జగ్గంపేట జనసేన ఇంచార్జి రమేష్ గారు తన సొంత ఖర్చులతో గత ఎన్నికల అన్నంతరం నుండి డొక్కా సీతమ్మ క్యాంటీన్ ని నిర్విరామం గా కొనసాగిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాధరపు వీరబాబు,కురుమల్ల నాగేశ్వరావు,బుద్ధిరెడ్డి శ్రీనివాస్, సత్తి సోమరాజు,గంధం శ్రీను, మొగిలి గంగాధర్, అడబాల వీరబాబు, మండపాక శ్రీరామ్,శ్రీమన్నారాయణ, డ్రిల్ మాస్టారు, శివరామకృష్ణ ఇతర జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫస్ట్ ర్యాంక్ విద్యార్థులకు మాజీ సర్పంచ్ మీసాల తాతారావు ప్రతిభ అవార్డ్స్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మాజీ పంచాయతీ సర్పంచ్ స్వర్గీయ మీసాల తాతారావు జయంతి సందర్భంగా జగ్గంపేట ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాలలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు మీసాల శాతారావు సతీమణి మీసాల బంగారమ్మ ఐదు వేల రూపాయలు చొప్పున లక్కాకుల నందిని 549 మార్కులు, అడపా సామ్యూల్ 479 మార్కులు సాధించిన రాజు విద్యార్థులకు 5000 రూపాయలు చొప్పున నగదు పురస్కారం అందించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పళ్ళు రొట్లు పంపిణీ చేశారు. సందర్భంగా మీసాల బంగారమ్మ మాట్లాడుతూ జగ్గంపేట మాజీ సర్పంచ్ మీసాలు తాతరావు జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం పదో తరగతి పరీక్షల్లో మండలంలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్కాకులు శీను, వెంట్రాప్రగడ రమేష్, జాజుల అచ్యుత్, రిటైర్డ్ డ్రిల్ మాస్టర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి మధురపూడి విమానాశ్రయంలో పలువురు ప్రముఖులు ఘన స్వాగతం

ప్రజా భూమి ప్రతినిధి మధురపూడి



పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి రాజమహేంద్రవరం మధురపూడి విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ , జిల్లా ఇన్చార్జ్ మంత్రి నిమ్మల రామా నాయుడు, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎస్పీ డి నరసింహా కిషోర్, ఏలూరు రేంజ్ డి ఐ జి జి అశోక్ కుమార్ శాసన మండలి సభ్యులు పెరబత్తుల రాజశేఖర్ , శాసన సభ్యులు బత్తుల బలరామ కృష్ణ, ఆదిరెడ్డి శ్రీనివాసు, మద్దిపాటి వెంకటరాజు, తదితరులు పాల్గొన్నారు.

# పాదాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ప్రజా భూమి రౌతులపూడి



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి మండలం బలరామపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ పాదాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా అమ్మవారిని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక టిడిపి యువ నేత సోమరౌతు చంద్రమౌళి ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ జాతర మహోత్సవ ఏర్పాట్లు వైభవంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందిచారు. ఈ కార్యక్రమంలో నాయకులు యిటంశెట్టి సూర్య భాస్కర్,లెక్కల రాము,గవిరెడ్డి గురునాధ్ తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ శంకుస్థాపన

ప్రజాభూమి రౌతులపూడి

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గము రౌతుల పూడి మండలం రాజవరం నుండి గంగవరం దిగువ శివాడ గ్రామాలకు కోటి అరవై లక్షల రూపాయలు నిధులతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణమునకు ఎమ్మెల్యే వరపుల సత్యప్రభ కొబ్బరికాయ కొట్టి, శంకుస్థాపన చేశారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా పరిష్కారం కానీ ఎన్నో రహదారులను ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్మిస్తున్నామని, అందులో భాగంగానే ఈ రహదారిని కూడా నిర్మించబోతున్నామని అన్నారు.. నియోజకవర్గంలో దెబ్బతిన్న ప్రతి రహదారిని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షుడి పోకల వంశీ నాగేంద్ర మాధవ్ కి శుభాకాంక్షలు

## కాకినాడ జిల్లా బిజెపి నాయకులు..

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులు గా పోకల వంశీ నాగేంద్ర మాధవ్ నూతన అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా విజయవాడ బందర్ రోడ్డు లో ఎస్ ఎస్ కన్వెంట్ హాల్ లో జరిగిన మీటింగ్ కు హాజరు అయిన కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ జనరల్ సెక్రెటరీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ మట్టా మంగ రాజు కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు, కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకులు పైలా సుభాష్ చంద్రబోస్, ప్రత్తిపాడు మండల



భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఊట వీరబాబు, ఏలేశ్వరం టౌన్ అధ్యక్షులు పైలా అయ్యప్ప, ఏలేశ్వరం రూరల్ మండల అధ్యక్షులు నీలి సురేష్ మరియు ఆంధ్రప్రదేశ్ బీజేపీ స్టేట్ కౌన్సిలర్ మెంబర్ కృష్ణారెడ్డి, బీజేపీ స్టేట్ కౌన్సిలర్ మెంబర్ కర్రి ధర్మరాజు, రాజమండ్రి పార్లమెంట్ బీజేపీ అధ్యక్షులు పిక్కి నాగేంద్ర , రాజమండ్రి జిల్లా మూర్ఛ అధ్యక్షురాలు రజనీ , పూర్వ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు ఏపీఆర్ చౌదరి , ఏలేశ్వరం రూరల్ మండల వైస్ ప్రెసిడెంట్ పతివాడ వెంకటేశ్వరరావు , జగ్గంపేట బీజేపీ కన్వీనర్ సాహితీ వర్మ , కోన సురేష్ , ప్రత్తిపాడు జగ్గంపేట నియోజకవర్గ బీజేపీ నాయకులు తదితరులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కి శుభాకాంక్షలు తెలిపియున్నారు

# వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం,మండలంలోని పేరవరం గ్రామ సచివాలయంలో వివేకానంద సేవా సమితి అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో డాక్టర్ సజ్జా శ్వేత,బుద్ధుడు ఆస్పటల్ వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కంటి వైద్య శిబిరాన్ని గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ పేరవరం గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని,మానవ శరీర అవయవాలలో అన్నింటికంటే ముఖ్యమైన కంటి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన వివేకానంద సేవా సమితి సభ్యులను అభినందించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 120 మంది కంటికి వైద్య పరీక్షలు చేయించుకున్నారని,20 మందిని ఆపరేషన్ నిమిత్తం రాజమండ్రి బుద్ధుడు ఆస్పత్రికి పంపించడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో అవసరాల సూర్యప్రకాశరావు, గ్రామ ఉపసర్పంచ్ కర్రి బాబ్జి,గ్రామ టిడిపి అధ్యక్షులు బర్ల కృష్ణార్జునులు,జిల్లా తెలుగు ఆర్గనైజింగ్ సెక్రటరీ మోర్త నాగేశ్వరరావు, బూత్ కన్వీనర్ మెలుగు రవికుమార్,బెరి అరవింద్, కాటుపల్లి రాజు,జోగా భాస్కరరావు, పెండ్యాల రాజు,కంటి వైద్య సిబ్బంది, పాల్గొన్నారు





# రామచంద్రాపురం డివిజన్ పరిధిలో సెక్షన్ 30 అమలు

## మందస్తు అనుమతులు తప్పనిసరి.

ప్రజాభూమి,రామచంద్రపురం.

రామచంద్రాపురం సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలు జూలై 1-నుండి 31వ వరకు అమల్లో ఉన్నట్లు రామచంద్రపురం డిఎస్పీ రఘువీర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలోరామచంద్రాపురం సబ్ డివిజన్ పరిధిలో ఉన్న రామచంద్రాపురం, ద్రాక్షారామం,పామర్రు , మండపేట టౌన్,, మండపేట రూరల్,అంగర, రాయవరం ,పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్నటువంటి ప్రాంతాలకు అమలులో ఉన్నట్లు పేర్కొన్నారు .వీటి ప్రకారం ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు వంటివి జరపడానికి వీలు లేదని తెలిపారు. అటువంటివి ఏమైనా జరపాలనుకుంటే రామచంద్రాపురం పోలీసు సబ్ డివిజన్ కార్యాలయం వద్ద ముందుగా అనుమతి పొందాలని పేర్కొన్నారు. ఈ విషయాన్ని అందరూ గమనించి, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా తీసుకుంటున్న చర్యలకు ఎప్పటిలాగే అందరూ సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# శ్రీ అబిత కుచంబ సమేత అరుణాచలేశ్వర స్వామి ఆలయాన్నిసందర్శించిన ఎమ్మెల్యేలు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు





కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజక వర్గం ఆంధ్ర అరుణాచలంగా ప్రసిద్ధిగాంచిన ప్రత్తిపాడు మండలం రాచపల్లిలో వెలసిన శ్రీ అపీత కుచాంబ సమేత అరుణాచలేశ్వర స్వామి వారి ఆలయంను జగ్గంపేట, పెద్దాపురం శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, నిమ్మకాయల చినరాజప్పలతో కలిసి స్థానిక ఎమ్మెల్యే సత్యప్రభ సందర్శించారు . ఈ నెల 4 నుండి ఏడో తారీఖు వరకు ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు, లక్ష్మీ, గణపతి హెూమాలు, వివిధ సంగ్రహణాలు పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు. శ్రీ దక్షిణామూర్తి స్వామి వారు , శ్రీలక్ష్మి హైగ్రీవ స్వామివారు శ్రీ సూర్య భగవాన్, శ్రీ కాలభైరవ, భారతమాత , మరియు మహా శివ భక్తులైన 63 మంది నాయనార్ల విగ్రహాల ప్రతిష్టా కార్యక్రమాలు కూడా నిర్వహించనున్న నేపథ్యంలో ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు ఆ ఏర్పాట్లను తిలకించేందుకు ఎమ్మెల్యేలు తరలి వెళ్లారు.., ఈ సందర్భంగా అరుణాచల స్వామివారి ఆలయమును సందర్శించుకున్న ఎమ్మెల్యేలు , ఆలయ కమిటీ పెద్దలను ప్రతిష్టా కార్యక్రమ విశేషాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న ఆలయ కమిటీ వారినీ అభినందిస్తున్నామన్నారు.. మా ప్రాంతంలో ఇంత గొప్ప ఆలయ నిర్మాణంలో మరియు వివిధ పూజా కార్యక్రమాల్లో భాగస్వాములై అరుణాచలేశ్వర ఆలయ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలియజేస్తున్నాను అన్నారు... ఆలయ అభివృద్ధిలో నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు .. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఇంతటి ప్రముఖ పుణ్యక్షేత్రంను మెట్ట ప్రాంతంలో నిర్మించడం సంతోషం అన్నారు. ఎమ్మెల్యే నిమ్మకాయ చినరాజప్ప ఆంధ్ర అరుణాచలం గా ప్రసిద్ధిగాంచిన ఈ ఆలయమును తిలకించడం సంతోష్ గా ఉందన్నారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి శ్రేణులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచానికి వైద్యులు అందిస్తున్న సేవలు మరువలేనివి సిహెచ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వాగు రాజేష్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం







పేద ప్రజల కి వైద్యులు అందిస్తున్న సేవలు వర్ణనాతీతవంని ఏలేశ్వరం సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ వాగు రాజేష్ అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులను ఎన్డీఏ కూటమి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు బొదిరెడ్డి గోపి, మూది నారాయణ స్వాములు మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న నేటి వైద్యశాస్త్రంలో సృష్టికి ప్రతి సృష్టి చేస్తున్న డాక్టర్ల సేవలు సమాజానికి చాలా అవసరం కొనియాడారు. డాక్టర్లు లేని ప్రపంచాన్ని అసలు ఊహించలేమని తెలిపారు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో వైద్యులు రోగులకు సేవలందించి ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడం తో సమాజంలో హాయిగా జీవనం కొనసాగి స్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా సిహెచ్ సీ సూపరిండెంట్ డాక్టర్ శైలజ ని వైద్యులను శాలువలు కప్పి పూలదండలు వేసి ఎన్డీఏ కూటమి నాయకులు ఘనంగా సన్మానించారు. డాక్టర్ శైలజ కేక్ కట్ చేసి, అందరికీ స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ జొన్నాడ వీరబాబు సామంతుల గోపి కోరాడ కృష్ణ ,రతిక్రింది సతీష్ గొల్లపూడి త్రిమూర్తులు సిరి ఫుడ్స్ కృష్ణ ఎన్ డి ఏ కూటమి నాయకులు కార్యకర్తలు రోగులు పాల్గొన్నారు.

# గండేపల్లి డిప్యూటీ యంపిడిఒ గా శ్రీనివాస్

ప్రజా భూమి.గండేపల్లి

గండేపల్లి మండల డిప్యూటీ యంపిడిఒగా ఐఎన్ శ్రీనివాస్ మంగళ వారం బాధ్యతలు చేపట్టారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందన్నారు. కాకినాడ జిల్లా పంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న ఈయన పదోన్నతిపై గండేపల్లి వచ్చారు. బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్‌ను మండలంలోని వివిధ గ్రామా పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిశారు. పంచాయతీరాజ్ జిల్లా అధికారుల ఆదే శాల మేరకు గ్రామాలలో పారిశుద్ధ్య మెరుగుపరుచుటకు, ఇంటి పన్నులు వసూళ్ళు అంశములపై చర్యలు చేపట్టడం జరుగుతుంద న్నారు.



# ప్రభుత్వ పథకాలు మాకు ఇవ్వడం లేదు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.

చినమట్టపల్లి గ్రామపంచాయతీ పరిధిలో జరిగినటువంటి గ్రామసభలో ప్రజలు మాట్లాడుతూ ప్రభుత్వం వారు సబ్సిడీ విత్తనాలు ,ఎరువులు ,రైతు భరోసా లాంటి ప్రభుత్వ పథకాలు మాకు ఇవ్వడం లేదని వ్యవసాయం ఎలా చెయ్యాలని, పొలాలు ఈ కె వై సి చెయ్యడం లేదని, పోలవరం ముంపు పేరుతో భూముల ముంపు వంక చూయించి ఇలా ఇబ్బందులకు గురిచేయడం ఏంటని ప్రజలు ప్రశ్నించారు. భూమికి భూమి ఇవ్వలేదు. భూమి నష్ట పరిహారం ఇవ్వకపోగా ఇన్ని ఇబ్బందులు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని విషయంపై ఎంపిటిసి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ఇది వాస్తవమే అని జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్లేలా ప్రజలందరూ కలిసి ఆందోళన చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ సభలో సర్పంచ్ పిట్ట రామారావు, పిసా కమిటీ సభ్యులు.సున్నం దూలయ్యా, కోటం జయరాజు, సున్న%శీ% వారిగూడెం, చినమట్టపల్లి, కన్నయ్య గూడెం గ్రామస్తులు పాల్గొన్నారు.





# అయినవిల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న అమలాపురం ఎంపి గంటి హరీష్ మాధుర్

ప్రజాభూమి అమలాపురం



వృద్దులు దివ్యాంగులు వితంతువులు ఇబ్బందులు పడకూడ దనే ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం పింఛన్లు పంపిణీ చేపడుతుందని అమలాపురం ఎంపి జి హరీష్ మాధుర్ అన్నారు. అంబెద్కర్ కోనసీమజిల్లా అయినవిల్లి లో మంగళవారం ఇంటింటికి తిరిగి పంపిణీ చేసే పింఛన్లు కార్యక్రమంలో పాల్గొని పింఛన్లు పంపిణీ చేసారు. అనంతరం రాష్ట్ర విద్యాశాఖ అధ్వర్యంలో ఏర్పాటైన సర్వే పల్లి రాధాకృష్ణ విద్యామిత్ర స్టూడెంట్స్ కిట్స్ ను విద్యార్ధులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవేటు పాటశాల లకు దీటుగా ప్రభూత్వపారశాల లను తీర్చి దిద్ది విద్యార్ధులకు మెరుగైన విద్య అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం మోటారు వాహనాలు జె ఎ సి ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరమైన విధానం వల్ల వాహన యజమానులకు ఇబ్బందులు కలుగుతాయని కమిటీ సభ్యులు తెలిపారన్నారు.ప్రయివేట్ ఏజెన్సీల ద్వారా కాకుండా గతంలో మాదిరిగానే రవాణా శాఖ మరియు వాహన యజమానుల ద్వారా ఈ సర్టిఫికెట్ ల ప్రక్రియ కొనసాగించాలని కోరారన్నారు. ఈ నూతన విధానాన్ని కొంతకాలం అమలు కాకుండా చూసి వాహన యజమానులకు సహకరించాలని కోరారని కావునా దీనిపై సంబంధిత అధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని తెలపడంతో పాటు వాహన యజమానుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎంపీ తెలిపారు.

# లయన్స్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే, చార్టర్ అకౌంట్స్ డే వేడుకలు

ప్రజాభూమి అమలాపురం



డాక్టర్స్ డే మరియు చార్టర్ అకౌంట్స్ డే సందర్భంగా అమలాపురం మండలం పేరూరు గ్రామం లో లయన్స్ నూతన కార్యవర్గం అధ్యక్షులు లయన్ సుధా గణపతి అధ్యక్షతన మంగళవారం డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు లయన్ మెల్విన్ జోన్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం డాక్టర్స్ డే మరియు చార్టర్ అకౌంటెంట్స్ డే సందర్భంగా పట్టణంలో గల ప్రముఖ వైద్యులు లయన్ డాక్టర్ పి ఎస్ శర్మ మరియు సాయి సంజీవిని హాస్పిటల్ డాక్టర్ రుద్రరాజు శిల్ప లను చార్టర్ అకౌంటెంట్స్ మంతా సత్యనారాయణ , గోకవరపు వరప్రసాద్ మరియు జి కామేశ్వరరావు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు అధ్యక్షులు లయన్ రవణం వేణు గోపాల్, రీజియన్ చైర్ పర్సన్ లయన్ బూరగాయల శివరామకృష్ణ, కార్యదర్శి లయన్ బెహరా హనుమంతరావు, కోశాధికారి లయన్ గుత్తుల నాగేశ్వరరావు,లయన్ జంపన సుమన్ వర్మ లయన్ సుగ్గు గోపి లయన్ పట్నాల రమణ లయన్ చిక్కాల సతీష్ లయన్ గోకవరపు మల్లికార్జున స్వామి మరియు ఇతర లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు .

# భీమనపల్లి ఉన్నత పారశాలలో పదవీ విరమణ చేసిన ఆరవ రామస్వామి నాయుడు కు ఘనసన్మానం

ప్రజాభూమి అమలాపురం



శ్రీ శిరంగు రంగనాయకమ్మ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత చపారశాల భీమనపల్లి నందు 20 సంవత్సరములు ఉపాధ్యాయుడిగా సేవలందించి ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులు గా తీర్చిదిద్ది పదవీ విరమణ పొందిన రామస్వామి నాయుడు దంపతులను మంగళవారం ఘనంగా సన్మానించారు. భీమనపల్లి గ్రామ కూడలి నుండి హైస్కూలు వరకు సుమారు కిలో మీటరు మేర బ్యాండ్ మేళ తాళాలతో విద్యార్థులు పూలు చల్లుతూ బాణా సంచా కాలుస్తూ ఊరేగింపుగా పాఠశాల వద్దకు తీసుకు వచ్చారు. ప్రధానోపాధ్యాయులు నూకల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎస్ఎంసి చైర్మన్ గుర్లింక చిన్న గ్రామ పెద్దలు,పాఠశాల పూర్వ విద్యార్థులు, ఘనంగా సన్మానించారు. ఎంపీటీసీ దేశంశెట్టి నాగరత్నకుమారి, నాగులాపల్లి శేషవేణి, మాజీ జెడ్పిటిసి దేశం శెట్టి లక్ష్మీనారాయణ, నీటి సంఘం డైరెక్టర్ మంచెం బాబి జనసేన అధ్యక్షులు గొలకోటి తాతాజీ ఉపాధ్యాయులు నడింపల్లి పద్మనాభన్ భాగ్యలక్ష్మి కొండలరావు పిడి మధుసూదనరావు ప్రసాద్ అనురాధ అనంతలక్ష్మి వేటూరి, అనుపమ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు ప్రాణదాతలు :డాక్టర్ చప్పిడి .

ప్రజాభూమి,రామచంద్రపురం.




వైద్యులు ప్రాణదాతలు అని సేవా భావంతో పనిచేస్తారని అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ పాస్ట్ డైరెక్టర్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు . మంగళవారం స్థానిక గాంధీ నగర్ లో అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు మద్ద వికాస్ అధ్వర్యంలో జరిగిన వైద్యుల దినోత్సవ వేడుకలో పాల్గొని ఆయన మాట్లాడారు .ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు వికాస్ మాట్లాడుతూ ప్రతి వైద్యుడు ఎంతో ప్రేమగా ఆప్యాయంగా ఉంటారని తెలియజేశారు ముఖ్యఅతిథిగా గవర్నర్ పెంకి గోవిందరాజులు మాట్లాడుతూ వైద్య ఉత్రి ఎంతో పవిత్రమైనదని చెప్పారు. సౌత్ మల్టిపుల్ ట్రెజరర్ వనం శ్రీనివాసరావు మాట్లాడుతూ వైద్యులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని వారి సేవలను సక్రమమైన రీతిలో మనం ఉపయోగించుకోవాలని తెలియజేశారు కార్యక్రమంలో మత్తు విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణ్ ప్రముఖ శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ తారక కృష్ణ నులుకుర్తి,డాక్టర్ చప్పిడి వెంకటేశ్వర రావులను ఘనంగా సత్కరించారు. వైద్యులపై భౌతిక దాడులు జరిపితే శిక్షార్హులని వైద్యులను గౌరవంగా చూడాలని మమ్మల్ని గుర్తించి సత్కరించిన అలయన్స్ క్లబ్ సభ్యులకు డాక్టర్ లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు జిల్లా క్యాబినెట్ కార్యదర్శి పింకీ శివకుమార్ పిఆర్ఓ సుభద్ర మన్యం గణేష్ వీరబాబు కాకరపల్లి శ్రీనివాసరావు, గణేష్ శ్రీనివాస్నాగమణి అను శ్యామల సరళ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కారులో ప్రయాణించిన పోసి బాబు

ప్రజాభూమి ప్రతినిధి కొవ్వూరు



తూర్పు గోదావరి జిల్లా, కొవ్వూరు నియోజకవర్గం, మలకపల్లి గ్రామంలో 'పేదల సేవలో' కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన కారులో స్వయంగా చర్మకారుడు పోశిబాబును ఎక్కించుకున్నారు. కొవ్వూరు మండలం దర్మవరం గ్రామం నుంచి తాళ్లపూడి మండలం మలకపల్లి వరకు సుమారు 2 కి.మీ మేర పోశిబాబుతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయాణించారు. కారులో వెళ్తున్న సమయంలో పోశిబాబు వృత్తి, జీవన స్థితిగతులు, ఎదుర్కొంటున్న సమస్యలు, కుటుంబ నేపథ్యం గురించి పోశిబాబును అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోశిబాబు ఇంటికి సీఎం చంద్రబాబు వెళ్లారు. ఆయన కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు.

# గౌరవ ప్రద జీవితానికి బాసట ఎన్టీఆర్ భరోసా పధకం

## కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



పేదలకు ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా సామాజిక భద్రత తోపాటు గౌరవ ప్రద జీవితానికి భరోసా ఏర్పడు తోందని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం స్థానిక పుర పాలక సంఘ 25 వ వార్డు 15వ సచివాలయ పరిధిలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ చేస్తున్న వార్డు సచివాలయ కార్యదర్శు లు ప్రభుత్వ ఉద్యోగులు ద్వారా ఇంటింటికి పింఛన్లు అందిస్తున్న ప్రక్రియను పరిశీలించారు అనంతరం వికలాంగులకు వృద్ధులకు స్వయంగా పింఛన్లను అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ పురపాలక సంఘ పరిధిలో అన్ని కేటగిరీలు కలిపి మొత్తం 4,361 మందికి రూ కోటి 94 లక్షల 72 వేల పంపిణీ చేస్తున్నట్లు తెలి పారు. 25వ వార్డు నందు 193 మందికి రూ 8,51,500 లు కేటగిరీల వారీగా పంపిణీ జరుగుతోందన్నారు లబ్దిదా రులకు పెన్షన్ మొత్తం సరైన విధంగా అందుతుందా లేదా? అనే విషయాన్ని అడిగి తెలు సుకున్నారు. జిల్లావ్యాప్తంగా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ చేయడం జరుగు తోందని, క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వ యంతో పనిచేసి ఇళ్ల వద్ద పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా చూస్తున్నారన్నారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో లబ్దిదారులతో మాట్లాడి పెన్షన్లు అందుకో వడంలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా, సమయానికి అందుతోందా? అని అడిగి అభిప్రాయాలు తెలుసు కున్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికు లు, మత్స్యకారులు, చర్మకా రులు, డప్పు కళాకారులు, హిజ్రాలు, హెచ్ఐవీ బాధి తులు, కళాకారులు వంటి సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో ఎన్టీ ఆర్ భరోసా అమలు చేయబ డుతోందన్నారు. సచివాలయ ఇతర ఉద్యో గులతో పింఛన్ల పంపిణీని నిర్వహిస్తున్నార న్నారు.లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందజేస్తు న్నారన్నారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో ఉన్నవారు నేరుగా పింఛను అందు కోవడం జరుగుతుంద న్నారు. ఒకటో తేదీన ఏదైనా కారణం చేత పింఛను తీసు కోలేని వారికి తదుపరి ఒకటి లేదా రెండు రోజుల్లో మళ్ళీ పంపిణీ చేస్తారని లబ్ధిదారులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరంలేదన్నారు. చెల్లించని పింఛన్లకు సంబంధించిన కారణా లను సంక్షేమ సహా యకులు నిర్దేశిత తేదీలోపు ఆన్లైన్ లో నమోదు చేస్తార న్నారు ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పురపా లక సంఘ కమిషనర్ నిర్మల్ కుమార్, డి ఆర్ డి ఏ, పి డి సాయి నాథ్ జయచంద్ర గాంధీ, తదితరులు పాల్గొ న్నారు.

# జిల్లాలో నిర్మాణ పనులను వేగవంతం చేయాలి:కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం




జిల్లాలో వివిధ పథకాలు కింద కొనసాగుతున్న నిర్మాణ పనులను వేగ వంతం చేయాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్ట ర్ ఆర్ మహేష్ కుమార్ సంబంధిత ఇంజనీర్లను కాంట్రాక్టర్లను ఆదేశించా రు. మంగళవారం కోనసీమ జిల్లా పరిధిలోని పలు నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత ఇంజనీర్లు కాంట్రాక్టర్లతో సమీక్షించి నిర్మాణాలు పూర్తి చేసేందుకై తగు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జొన్నాడ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు టైం లైన్లో ఫ్లైయాస్ తో వంతెన కు అనుబంధంగా అప్రోచ్ రోడ్ల నిర్మాణాన్ని వేగవం తం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశిం చారు. ప్రస్తుత వర్షాకా లంలో సర్వీస్ రోడ్లు అ ధ్వాన్నంగా మారాయని, ఈ ప్రాంతంలో ఇసుక స్టాక్ యార్డులు ఉండడం మూలంగా ఇసుక తర లింపుకు ఇబ్బందులు తలెత్తకుండా ఈ సర్వీస్ రోడ్లను వారం రోజుల్లోగా బాగు చేయాలని కాంట్రా క్టర్ రామకృష్ణను ఆదేశిం చారు. కోటిపల్లి – నరసాపురం రైల్వే లైన్ నిర్మాణానికి సంబంధించి సానిపల్లి లంక వద్ద రైతులు భూమి ని ఇవ్వడానికి అంగీకారం తెలిపారని, భూ యజ మాని నుండి అంగీకార పత్రం తీసుకొని ఇస్తామ ని జిల్లా కలెక్టర్ తెలిపారు. నరసాపురం బైపాస్ రోడ్డు కు సంబంధించి 98శాతం భూసేకరణ పూర్తయింద ని 2 శాతం మాత్రమే పెండింగ్ ఉందన్నారు. కావున త్వరగా టెండర్లు పిలిచి నిర్మాణ పనులు ప్రారం భించాలన్నారు. స్థానిక వర్గానికి సంబంధించి ఉప్పల గుప్తంలో ఆరు ఎకరాలు భూసేకరణకు ప్రతిపాదించామన్నారు ఇండస్ట్రియల్ పార్కు అనుబంధంగా అప్రోచ్ రహదారులు విశాలంగా ఉండాలని మౌలిక వసతు ల కల్పన పూర్తిస్థాయిలో చేపట్టాలని ఆయన ఆదే శించారు. ఈ కార్యక్రమం లో జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి, ఏపీ ఐసీసీ జోనల్ మేనేజర్ ఏ రమణారెడ్డి, జాతీయ రహదారుల ఏఈలు వెంకటరమణ, శ్రీనివాస్ ట్రాన్స్కో డి ఈ పుల్లయ్య, డ్రైనేజీ డి ఈ నాగార్జున రావు, పంచాయతీరాజ్ ఎస్ ఇ పి రామకృష్ణారెడ్డి, డి ఈ , ఎ రాంబాబు, రైల్వే ఇంజనీర్లు అజయ్ ప్రసాద్ అసోసియేట్ ఇంజనీర్ పి ఎస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్ర కీలకం

## ఏరియా ఆసుపత్రి వైద్యులకు నేతలు సన్మానం.

ప్రజాభూమి,రామచంద్రపురం.



ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్ర కీలకమని, వారి నిస్వార్ధ సేవలు వెలకట్టలేనివని మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా రామచంద్రపురంలోని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ తోపాటు పలువురు వైద్యులను మంగళవారం దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యవృత్తి అతి పవిత్రమైనదని, దేవుని తర్వాత వైద్యులకే ప్రతి ఒక్కరూ చేతులెత్తి నమస్కరించి గౌరవిస్తారన్నారు. కరోనా మహమ్మారి విపత్కర సమయంలో ఎనలేని సేవలందించిన డాక్టర్లకు, వైద్య సిబ్బందికి ప్రజలు రుణపడి ఉంటారన్నారు. కరోనా విది నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన డాక్టర్లకు ఘన నివాళులు అర్పించారు. సమాజం క్షేమం కోరుతూ ఆరోగ్యవంతమైన సమాజం కోసం డాక్టర్లు కీలకపాత్ర పోషిస్తున్నారని, వారిని గౌరవించు కోవడం మన కనీస బాధ్యత అన్నారు. ఆరోగ్య భారత్, ఆరోగ్యాం ధ్రప్రదేశ్ కు వైద్యులే ప్రధాన భూమిక పోషిం చాలని ఈ సందర్భంగా కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలో కొచ్చిన ఏడాది కాలంలో ప్రజారోగ్య రంగాన్ని బలోపేతం చేశామని ఈ సంద ర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్ర శేఖర్, కూటమి పార్టీ నాయకులు, పలువురు వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బిజెపి నేత ఎన్నికలలో రామచంద్రపురం బిజెపి శ్రేణులు. అభినందించిన హాసన్ బాధ సర్పంచ్ సతీష్ రావు.

ప్రజాభూమి,రామచంద్రపురం.



విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్ష ఎన్నికల్లో రామచంద్రపురం నియోజకవర్గానికి చెందిన పలువురు బిజెపి శ్రేణులు హాజరైయ్యారు.ఈసందర్భంగాఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులుగా ఎన్నికైన పి. వి.ఎస్.మాధవ్‌ని ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరై వారిని అభినందించారు. ఈసంర్భంగా బిజేపి నాయకులు,రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, కోనసీమ జిల్లా బీజేపి కిసాన్ కార్యదర్శి గుబ్రాల సత్యనారాయణ.ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా బిజెపి ఇంచార్జి కర్రి చిట్టిబాబు,రామచంద్రపురం నియోజక వర్గ బిజెపి కో కన్వీనర్ సలాది చంద్రశేఖర్, రామచంద్రపురం మండలం రూరల్ ప్రెసిడెంట్ ఆకేటి శ్రీ కృష్ణ,గంగవరం మండలం బిజెపి ప్రెసిడెంట్ కొప్పిశెట్టి చంద్రరావు (చందు),కాజులూరు మండల బిజెపి ప్రెసిడెంట్ పుణ్యమంతుల శివాజీ, రామచంద్రపురం టౌన్ బిజెపి ప్రెసిడెంట్ దునే శ్రీనివాస్, గంగవరం మండల సోషల్ మీడియా కన్వీనర్ అవసరాల వెంకట రమణ మూర్తి, కాజులూరు మండల మాజీ మండలాద్యక్షులు,బిజెపి సీనియర్ నాయకులు సలాది వీరబాబు,పి.కె.రాఘవేంద్ర రావు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టిని తరలిస్తున్న మూడు లారీలు సీజ్. ఆర్డీవో దేవరకొండ అఖిల

ప్రజాభూమి,రామచంద్రపురం



రామచంద్రపురం నియోజక వర్గం కే గంగవరం మండలం మసకపల్లి రెవెన్యూ పరిధిలో అక్రమంగా గుండ్రు మట్టిని తరలిస్తున్న మూడు లారీలను స్వాధీనం చేసుకని చీట్ చేసినట్లు రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల తెలిపారు. ఈ మేరకు మంగళవారండాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలు నిర్వ హిస్తున్నట్లు వదంతులు వస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఇసుక రీచ్ లను తనిఖీ చేసి నివేదిక అందజేయాలన్న సూచనలకు అనుగుణంగా మంగళ వారం కే



గంగవరం మండల పరిధిలోని మసక పల్లి గ్రామంలో సర్వే నెంబర్ 8 లో ఏటుగ ట్టు వద్ద అక్రమంగా గోండ్రు మట్టిని మూడు లారీలలో తరలిస్తుండగా మూడు లారీలను సీజ్ చేసినట్లు తెలిపారు జిల్లా కలెక్టర్ ఆదేశా నుసారం మంగళవారం ఆర్డీఓ నేతృత్వం లోని రెవెన్యూ పోలీసు అధికా రుల బృందం ఆకస్మిక తనిఖీ లు నిర్వహించగా అక్రమంగా ఎటువంటి అనుమతులు పొంద కుండా గోండ్రు మట్టి తరలిస్తున్న సీట్ చేసి జిల్లా భూగర్భ గనుల శాఖకు అప్పగిం చడం జరిగిందని ఆర్డీఓ అఖిల తెలిపారు. ఈ తనిఖీలు తాసిల్దారు శ్రీరామ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు వీఆర్వో, పోలీసులు పాల్గొన్నారు.

# మలకపల్లి గ్రామం లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

## పలు పెన్షన్ను పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం





కొవ్వూరు నియోజక వర్గానికిచెందిన తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామం చేరుకొన్నా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు ఎదురెళ్లి ఘన స్వాగతం పలికారు. అనంతరం మలకపల్లి లో పేదల ఇంటింటికి వెళ్లి వారి ఇంటి వద్దకే స్వయంగా ముఖ్యమంత్రి వొచ్చి రాష్ట్ర పెన్షన్ పంపిణీ చెయ్యడం పట్టలేనంత ఆనందం వ్యక్తం చేస్తున్న మలకపల్లి గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన లో భాగంగా తొలుత మలకపల్లి గ్రామానికి చెందిన సనమంద్ర పోశి బాబు చర్మ కార పెన్షన్, గెడ్డం కృష్ణ దుర్గా వితంతు పెన్షన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది.రాష్ట్ర ముఖ్యమంత్రి తమ ఇంటి వద్దకే స్వయంగా వొచ్చి పెన్షన్ సొమ్ము అందచేయడం పట్ల ఆయా కుటుంబ సభ్యులు, పెన్షన్ దారులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆయన చిరకాలం ముఖ్యమంత్రిగా ఉండాలని ఆశీర్వదించారు.

ప్రజాభూమి



## నోటు పుస్తకాల పంపిణీ

ప్రజాభూమి పోరుమామిళ్ల :




పోరుమామిళ్ల మండలంలోని చిత్తా శౌరి రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ సహకారంతో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతుల ఆధ్వర్యంలో వారి ప్రతినిధి ఎల్. ప్రసాద్ రెడ్డి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలైన గిరి నగర్, సుందరయ్య కాలనీ, నర్సింగ్ పల్లి, పోరుమామిళ్ల మెయిన్, ఈదుళ్ళపల్లి, ఇందిరానగర్, గురప్ప గారి పల్లె, మహబూబ్ నగర్, ఆది ఆంధ్ర పాలెం, వాసుదేవపురం, రామాయపల్లె, రామేశ్వరం, వెంకటాపురం, చింతల పల్లె గ్రామాలలో చదువుతున్న బాల బాలికలు 973 మందికి 2920 నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని పేద పిల్లలకు సహాయ సహకారం అందించాలనే ఉద్దేశంతో ఈ నోటు పుస్తకాల పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు గండి క్షేత్రంలో బహిరంగ వేలం పాట

### - గండి దేవస్థానం ఆలయ పాలక మండలి చైర్మన్ కావలి కృష్ణతేజ
### - ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య

ప్రజాభూమి, చక్రాయపేట

రాయలసీమ జిల్లాలలోనే ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలో నేడు బుధవారం బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు గండి దేవస్థానం ఆలయ పాలక మండలి చైర్మన్ కావలి కృష్ణతేజ, ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకట సుబ్బయ్య లు తెలిపారు. గండి క్షేత్రంలో జూలై నెల 25 నుంచి ఆగస్టు 28 వరకు జరుగు శ్రావణమాస ఉత్సవాల ఏర్పాట్లలో భాగంగా ప్రత్యేక పూల అలంకరణ , విధ్యుత్ దీపాలంకరణ, చలువ పందిల్లు, భారికేడ్లు ఏర్పాటు , ఫోటోలు, వీడియో రికార్డింగ్ లు , స్వాగత ఆర్చీలు, మరియు ప్రత్యేక భజంత్రీల ఏర్పాట్లకు సంబంధించి సీల్డ్ టెండర్లు, మరియు దేవస్థాన ఆవరణలో తాత్కాలిక దుకాణాలు పెట్టుకుని వ్యాపారం చేసుకొనుటకు ఖాళీ స్థలమును ప్లాట్లు గా విభజించి సదరు ప్లాట్లను గండిక్షేత్రం లోని కార్యాలయం నందు జులై 2 వ తేదీన ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. టెండర్ దారులు వేలం పాటలో పాల్గొని ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని వారు కోరారు. శ్రావణమాస ఉత్సవముల సందర్భంగా చేపట్టవలసిన వివిధ ఏర్పాట్లు, కార్యక్రమముల గురించి చర్చించుటకు అదే రోజున గండిక్షేత్రం లో గండి ఆలయ పాలకమండలి సమావేశం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

## దాసరి రవిశంకర్ సేవలు మరువలేనివి

### - చక్రాయపేట మాజీ జడ్పీటీసీ జయచంద్ర యాదవ్

ప్రజాభూమి, వేంపల్లె



తల్లిదండ్రులు జన్మనిస్తే డాక్టర్లు పునర్జన్మనిస్తారని చక్రాయపేట మండలం మాజీ జడ్పీటీసీ జయచంద్ర యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వేంపల్లె పట్టణంలో ఎనలేని వైద్య సేవలు అందిస్తున్న పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్ ను వేంపల్లె లోని ఆయన వైద్య శాలలో ఘనంగా సన్మానించారు. అనంతరం మాజీ జడ్పీటీసీ జయచంద్ర యాదవ్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా చక్రాయపేట, వేంపల్లి మండలాలలో డాక్టర్ దాసరి రవిశంకర్ రోగులకు ఎనలేని వైద్య సేవలు అందిస్తున్నారని కొనియాడారు. రోగులకు ఏ అవసరం వచ్చినా రాత్రి పగలు అని తేడా లేకుండా రోగులకు వైద్య సేవలు అందిస్తూ డాక్టర్ దాసరి రవిశంకర్ మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారని కొనియాడారు. జనసేన పార్టీ లో రాజకీయంగా ఉన్నత స్థాయి లో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ మంచి నాయకుని గా గుర్తింపు సంపాదించారని తెలిపారు. అనంతరం డాక్టర్ దాసరి రవిశంకర్ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా రోగులకు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. మానవత్వానికి, మంచితనానికి మరోపేరే వైద్య సేవలు అని అన్నారు. ఈ వైద్య వృత్తిలో కొనసాగుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ కుమార్ రెడ్డి, చెన్నకృష్ణా రెడ్డి, వెంకట రమణ, లక్ష్మీ నారాయణ రెడ్డి, శివ కృష్ణ, నారాయణ, చాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## కడప జిల్లా ఎస్పీని కలిసిన ఒంటిమిట్ట టిడిపి నాయకులు

ప్రజాభూమి ఒంటిమిట్ట:



కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ గౌడ్ ను మంగళవారం ఉదయం ఆయన కార్యాలయంలో రాష్ట్ర మాజీ డైరెక్టర్ ఒంటిమిట్ట తెలుగుదేశం నాయకులు కొమరా వెంకట నరసయ్య మామిళ్ళ ఈశ్వరయ్య మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీని శాలువాతో పుష్పగుచ్ఛముతో ఘనంగా సన్మానించారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో స్కందషష్టి పూజలు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం స్కందషష్ఠి సందర్భంగా స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శేషగిరిరావు నేతృత్వంలో స్వామి అమ్మవార్లకు అభిషేకం, మంత్రాపుష్పం, నైవేద్యం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధి సింగనమల సాంబశివుడు, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య లేకుండా పరిష్కారానికి కృషి చేస్తాం

### - సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని పుల్లయ్య తోట నందు కొంతకాలంగా హ్యాండ్ బోర్ రిపేర్ రావడంతో స్థానిక ప్రజలు నీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పుల్లయ్య తోట నాగేష్, బాబు, శివ, స్థానికులు కలిసి మంగళవారం ఈ విషయాన్ని సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సర్పంచ్ ఎంపీడీవో కులాయమ్మ దృష్టికి తీసుకెళ్లి హ్యాండ్ బోర్ ను వెంటనే మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చారు. దీంతో స్థానిక పుల్లయ్య తోట ప్రజలు సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు కు కృతజ్ఞతలు తెలియజేశారు. పట్టణంలో తాగునీటి సమస్య ఎక్కడ ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు తెలిపారు.

## తాగునీటి పనుల కోసం రూ.65 కోట్ల ప్రతిపాదన :రూ.15 కోట్లు మాత్రమే మంజూరు

### మిగిలిన రూ.50 కోట్లు విడుదల చేయాలి
### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల ప్రథమ శ్రేణి పురపాలక సంఘ పరిధిలో తాగునీటి సరఫరా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధుల కింద రూ.65 కోట్లు మంజూరు చేయాల్సిన అవసరం ఉంది అని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వ యకర్త మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారంవిలేకరులతో మాట్లాడుతూ క్లియర్ వాటర్ సంప్, పంప్ హౌస్, పంప్ సెట్లు, క్లియర్ వాటర్ ఫీడర్ మెయిన్లు, 3800 కేఎల్ సామర్థ్యమున్న ఎలివేటెడ్ లెవల్ సర్వీస్ రిజర్వాయర్లు, డిస్ట్రిబ్యూషన్ మెయిన్లు నిర్వహణ (ఓ అండ్ ఎం) పనులు చేపట్టాల్సి ఉంది అన్నారు.ప్రభుత్వ ఉత్తర్వు నెం.344, కేవలం రూ.15 కోట్లు మాత్రమే మంజూరు చేయడం జరిగిం ది అన్నారు. మిగిలిన రూ.50 కోట్లను వెంటనే విడుదల చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నా రు. పులివెందుల ప్రజలకు మిషన్ మోడ్లో శుద్ధమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నిధుల విడుదలలో జాప్యం జరగకుండా చూడాలని ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు. ఈ కార్యక్రమములో వేంపల్లి మండల అద్యక్షులు రామకృష్ణ,జిల్లా నాయకులు వేమా రాజా,బద్రీనాథ్,నాగరాజ, సుబ్రమణ్యం,రాఘవయ్య,ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా లో గ్రామస్థాయి జన సురక్ష, ఫైనాన్షియల్ ఇన్ క్లూ జన్ కార్యక్రమం

ప్రజాభూమి, వేంపల్లె




స్థానిక పట్టణంలోని శ్రీరామ్ నగర్ లో కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమమునకు జిల్లా అధికారి అయిన లీడ్ డిస్టిక్ ఆఫీసర్ జనార్ధన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎల్డీఎమ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ఇన్సూరెన్స్ యొక్క ఉపయోగాలను తెలియజేస్తూ, ఇన్సూరెన్స్ లేనివారికి బ్యాంకులో గాని లేదా ఆర్థిక అక్షరాస్యత కేంద్రంలో గాని ఇన్సూరెన్స్ చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం నోడల్ ఆఫీసర్ వెంకటేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో తెలిపిన విషయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కేడిసిసి బ్యాంకు మేనేజర్ శరణ్య మాట్లాడుతూ ఇది కేంద్ర ప్రభుత్వ బీమా కాబట్టి ప్రతి ఒక్కరూ అకౌంటు కి ఇన్సూరెన్స్ ఉందో లేదో తెలుసుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎల్డీఎమ్, నోడల్ ఆఫీసర్, డీసీసీ బ్యాంక్ మేనేజర్, డిసిసి బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం వేంపల్లి కౌన్సిల్ లు తదితరులు పాల్గొన్నారు.

## జీవామృతం మొక్కకు ప్రాణం



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మండలంలోని యర్రబల్లె -2 రైతు సేవా కేంద్రంలో మండలవ్యవసాయ అధికారి వి. చెన్నా రెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్ర మం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకాన్ని త్వరలో ప్రారంభించడం జరుగుతుంది అని తెలిపారు. ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి 3 విడతలలో 20000 రూపాయలు రైతుల అకౌంట్ లలో జామచేయడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం అని ఆయన అన్నారు. పులివెందుల మండలంలో 4567 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ది పొందుతారని ఆయన తెలిపారు. అలాగే కందులు మినికిట్స్ పూర్తిగా ఉచితంగా ఇస్తున్నామని కంది సాగుచేసే రైతులు రైతు సేవ కేంద్రం సిబ్బంది ని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకో వాలని తెలిపారు. అనంతరంప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ అరటి పొలానికి మొక్కకు కావాల్సిన పోషకాల కోసం జీవామృతం తయారీ అక్కడే డెమో గా చేసి రైతులకు చూపించారు.ఈ జీవామృతం తయారీ విధానం 200 లీటర్ల డ్రమ్ము తీసుకు 10 లీటర్ల మూత్రం, 10 కేజీల పేడ,రెండు కేజీల పప్పు దిను సుల పిండి,నల్లబెల్లం గుప్పెడు పుట్ట మట్టి కలిపి ఉదయం సాయంత్రం కర్ర సహాయంతో తిప్పాలి వారం రోజులకు తవారవుతాది వాటిని మన పొలానికి పారించవచ్చు పది శాతం నీటిలో కలుపుకొని పిచ్చికారి చేయవచ్చు అన్నారు. అన్ని రకాల పంటలకు మొక్కకు కావలసిన అన్ని రకాల పోషకాల కోసం ఉపయోగపడుతుందని అన్నారు . అదేవిధంగా రైతు సేవ కేంద్ర అసిస్టెంట్స్ కి రోజువారి పనితీరును ఏ విధంగా ఉండాలన్నది. దిశానిర్దేశమిచ్చారు.ఈ కార్యక్రమంలో మోడల్ మేకర్ యామిని లత, డిజిటల్ సుభహాన్, రైతు సేవ కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వండి

ప్రజాభూమి, వేంపల్లె




టిడిపి పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలని టిడిపి యువ నాయకులు గంగాధర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి లు కోరారు. మంగళవారం ఉండవల్లిలో జరిగిన ప్రజా దర్బార్ లో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను వేంపల్లెకు చెందిన టిడిపి యువ నాయకులు గంగాధర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి లు కలిసి వినతి పత్రం అందజేశారు. పార్టీలో ఉన్న చాలా మంది యవత ఉద్యోగ అవకాశాలు కోసం ఎదురు చూస్తున్నారని అలాంటి వారికి కూడ ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకోవాలని కోరారు. అలాగే వేంపల్లెలో పలు సమస్యలు ఉన్నాయని వాటిని కూడ పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని వారు మంత్రిని కోరారు. దీంతో స్పందించిన మంత్రి నారా లోకేష్ పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. నిరుద్యోగ సమస్య కూడ లేకుండా చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. పులివెందుల నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం పని చేయాలని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశించినట్లు వారు చెప్పారు.

## దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని నవతలాడ్జి ఎదురుగా కొన్ని దశాబ్దాలుగా వస్త్రవ్యాపారం నిర్వహిస్తూ, రెండేళ్ల క్రితం మరణించిన దుస్తుల వ్యాపారి టీవి సుబ్బారావు చిరస్మరణీయుడని, ఆయన సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ,వారి కుమారులు సుగుణా కర్, చంద్రశేఖర్ కుటుంబసభ్యులు ప్రతి ఏడాది సుబ్బారావు స్మారకార్థం దివ్యాంగులకు చేయూత నందించడం అభినందనీయమని వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డా ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంగళవారం పులి వెందుల పట్టణంముద్దనూరురోడ్డులోని వికలాంగు ల కమ్యూనిటీ భవనంలో వస్త్రవ్యాపారి స్వర్గీయ టీవీ సుబ్బారావు 64వ జయంతిని పురస్కరించు కుని వారికుటుంబసభ్యులు ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమం లో ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటిం చారు. అనంతరం సుబ్బారావు కుమారుల చేతుల మీదుగా 30 మంది దివ్యాం గులకు దుప్పట్లు వితరణగా అందించారు.ఈ కార్యక్రమంలో సుబ్బా రావు కుటుంబసభ్యులు సుగుణాకర్, చంద్రశేఖర్, అవోపా సేవాసంస్థ కార్యవర్గ సభ్యులు లెక్చరర్ రాఘవేంద్ర పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌ల తనిఖీ

ప్రజాభూమి, పులివెందుల




పులివెందుల మండలంలోని 73 పోలింగ్ బూత్ లను పులివెందుల మండల తహశీల్దార్ నజీర్ అహ్మద్ మంగళవారం తనిఖీ నిర్వహించారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్, ఆంధ్రప్రదేశ్ ఆదేశాల మేరకు,జిల్లా ఎన్నికల అధికారి ఉత్తర్వుల మేరకు పులివెందుల మండలంలోని 73 పోలింగ్ బూత్ లను మంగళవారము ఆయన తనిఖీ చేసి మౌలిక వసతుల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్లో పేర్లలో ఏమన్నా తప్పులున్నాయా? అని పరిశీలించామ ని,1200 ఓటర్ల కంటే ఎక్కువ ఉన్న పోలింగ్ బూత్ లను విభజన కొరకు పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేయడం జరిగిం దన్నారు.ఈ కార్యక్ర మంలో ఆర్ ఐ షేక్షావల్లి రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్త మాధవరం,కొండమాచుపల్లి లో తొలి అడుగు కార్యక్రమం: హాజరుకానున్న చమర్తి జగన్ మోహన్ రాజు

### - తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గజ్జల నర్సింహారెడ్డి, బొబ్బిలి రాయుడు.

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం 2వ తేదీ బుధవారం నాడు ఉదయం 8:30 గంటలకు ఒంటిమిట్ట మండలం లోని కొత్త మాధవరం, కొండ మాచుపల్లి లో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు హాజరుకానున్నారు. అని ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు కావున ఒంటిమిట్ట మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తొలి అడుగు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మనవి ఉదయం కొత్త మాధవరం పార్టీ కార్యాలయం దగ్గర సచివాలయం ఎదురుగా నామాల వెంకటయ్య ఆధ్వర్యంలో టిడిపి పార్టీ కార్యాలయంలో అల్పాహారం ఏర్పాటు చేయనున్నారు.

## ఒంటరి మహిళ దారుణ హత్య?

### దుర్వాసన రావడంతో పోలీసులకు స్థానికులు సమాచారం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని గుంతబజారుకు చెందిన ఒంటరి మహిళ హసీనా (46) అనుమానస్పద స్థితిలో మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. స్థానికుల కథనం మేరకు హసీనా అనే మహిళ పట్టణంలోని వివేకానంద పాఠశాల సమీపంలో నివసిస్తుంది. హసీనా కువైట్ నుంచి వచ్చి ఇక్కడే వివాహం చేసుకోకుండా ఒంటరిగా ఉంటూ వడ్డీలకు డబ్బులు ఇచ్చేదని సమాచారం. హసీనా నివాసం నుంచి దుర్వాసన వస్తున్నడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సీఐ చాంద్ భాషా,ఎస్ఐ నారాయణలు సంఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పరిశీలించారు.హసీనా మృతదేహం పై గొంతు, చేతులపై రక్త గాయాలు ఉండడంతో హసీనాను ఎవరైనా హత్య చేశారా? అని అనుమానం రేకె త్తింది.హసీనా మృతదేహం దుర్వాసన వస్తుండ డంతో దాదాపు నాలుగు, ఐదు రోజులు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.హసీనా మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం కడప రిమ్స్ తరలించినట్లు తెలి పారు. షబ్బీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజాభూమి


## డిప్యూటీ సీఎం సభ ప్రాంగణంకు స్థలం పరిశీలించిన ఎమ్మెల్యే కందుల

ప్రజాభూమి మార్కాపురం



ఈ నెల నాలుగున డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్కాపురం పర్యటన నేపథ్యంలో తాసిల్దార్ చిరంజీవి తో కలిసి సభ ప్రాంగణం నికి స్థలం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, సీఐ సుబ్బారావు, జనసేన ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్, బిజెపి ఇంచార్జ్ పివి కృష్ణారావు. టౌన్, రూరల్, ఎస్సైలు, సైదు బాబు, అంకమ్మరావు, పాల్గొన్నారు.

జాతీయ డెంగ్యూ మాసోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

## ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి: ఆర్ నాగేందర్ రెడ్డి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం జాతీయ డెంగ్యూ మాసోత్సవం సందర్భంగా జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల నందు అవగాహన సదస్సు,మానవహారము ర్యాలీ నీ మార్కాపురం మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ అయిన ఆర్ నాగేంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం .జరిగింది. ఈసందర్భంగ సబ్ యూనిట్ ఆఫీసర్ మాట్లాడుతూ డెంగ్యూ నివారణకు తీసుకోవలసిన జాగ్రతలుతెలియజేస్తూ దోమతెరలు వాడాలని, ఇంటి పరిసరాలు.పరిశుభ్రంగాఉంచుకోవాలి తెలియజేశారు. జడ్పీహెచ్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మునగాలచంద్ర శేఖర్రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క రూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని,మురికి నీటి గుంటలు లేకుండా చూసుకోవాలని, చెత్త చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురికి నీటి కాల్వలో దోమలు పెరగకుండా ఉండాలంటే కిరోసిన్ను నీటినిల్వలమీద చల్లడం గానీ, దోమల మందు పిచికారి చేయడంద్వారా దోమలు వృద్ధి చెందకుండా నివారించవచ్చుని తెలియ జేసారు.ఈకార్యక్రమంలో హై స్కూల్ టీచర్స్ రమేష్. వీరారెడ్డి పిడి దామోదర్ రెడ్డి ఆరోగ్యకార్యకర్తలు ఎం కాశయ్య ఎం సత్యనారాయణ ఆర్ శ్రీనివాసులు పట్టణ పరిధిలోని ఏ.ఎన్ ఎం లు. ఆషా వర్కర్లు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు బిక్షయాటన

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం మున్సిపాలిటీ ఇంజనీరింగ్ విభాగ కార్మికులు 4వా రోజు కూడా నిరసన కొనసాగించారు. ఈరోజు వారు వినూత్నంగా బిక్షాటన చేస్తూ ఆందోళన చేపట్టారు. "జీతాలు పెంచకపోతే బిక్షమెత్తాల్సిన స్థితి" అని వ్యాఖ్యానించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతోంది. "జూలై 4వ తేదీ లోపుసమస్యలుపరిష్కరించకపోతే మంచినీటి సరఫరా ఆపేస్తాం" అని హెచ్చరించారు.

## ఘనంగా శ్రీ వారాహి దేవి నవరాత్రి ఉత్సవాలు

ప్రజా భూమి, రామచంద్రపురం





రామచంద్రపురం మండలం రాయల చెరువు కట్ట సమీపాన వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు మంగళవారం శ్రీ వారాహీ దేవి నవరాత్రుల ఉత్సవాలు.కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. ఉదయం పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు మరియు శ్రీ బృహద్వారాహీ దేవి మంత్ర హోమాలు నిర్వహించారు. సాయంత్రం కళాకారులచే గాన కచేరి, జగద్గురువుల దివ్య సమక్షంలో పూజ్యశ్రీ మాతాజీ వారిచే శ్రీ పాతాళశ్వేత వారాహీ దేవికి దర్బారు సేవా నిర్వహించారు.

ఆరవ రోజు సుమారు 9000 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు.

## అరకొర కేటాయింపులతో దగ,ఇమామ్..మౌజాన్ ల గౌరవ వేతనంపై కూటమి సర్కార్ కుట్రలు

### వైసీపీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్,

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం అరకొర నిధులు కేటాయించి ఏపీలోని ఇమామ్, మౌజాన్ లకు గౌరవ వేతనం ఇవ్వకుండా కూటమి సర్కార్ దగా చేస్తోందని వైసీపీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ విమర్శించారు. కూటమి సర్కార్ హామీలను నమ్మి ఓటేసినందుకు ఇమామ్ మౌజాన్ లను కూడా చంద్రబాబు ప్రభుత్వం దగా చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలోని ఏ వర్గం కూటమి సర్కార్ పాలనలో సంతోషంగా లేదన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలను ఏదో ఒక రూపంలో చంద్రబాబు సర్కార్ దగా చేస్తూనే ఉందని ఆయన విమర్శించారు. కానీ చంద్రబాబు సర్కార్ ఓ విషయం మర్చిపోతున్నారని, దగాకు గురైన ప్రతి వర్గం ఎన్నికలు ఎపుడొస్తాయా కూటమి సర్కార్ ను ఎపుడు ఓడించాలా అన్నది ఎదురు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే జగన్ పాలన వస్తుందని ఇమామ్ , మౌజాన్ లకు గౌరవ వేతనం విషయంలో తప్పకుండా వైసీపీ ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

## జిల్లా లో గ్రామస్థాయి జన సురక్ష, ఫైనాన్షియల్ ఇన్ క్లూ జన్ కార్యక్రమం

ప్రజాభూమి, వేంపల్లె




స్థానిక పట్టణంలోని శ్రీరామ్ నగర్ లో కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమమునకు జిల్లా అధికారి అయిన లీడ్ డిస్టిక్ ఆఫీసర్ జనార్దన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎల్డీఎమ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ఇన్సూరెన్స్ యొక్క ఉపయోగాలను తెలియజేస్తూ, ఇన్సూరెన్స్ లేనివారికి బ్యాంకులో గాని లేదా ఆర్థిక అక్షరాస్యత కేంద్రంలో గాని ఇన్సూరెన్స్ చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం నోడల్ ఆఫీసర్ వెంకటేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో తెలిపిన విషయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కేడిసిసి బ్యాంకు మేనేజర్ శరణ్య మాట్లాడుతూ ఇది కేంద్ర ప్రభుత్వ బీమా కాబట్టి ప్రతి ఒక్కరూ అకౌంటు కి ఇన్సూరెన్స్ ఉందో లేదో తెలుసుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఎల్డీమ్, నోడల్ ఆఫీసర్, డీసీసీ బ్యాంక్ మేనేజర్, డిసిసి బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం వేంపల్లి కౌన్సిల్ లు తదితరులు పాల్గొన్నారు.

## నడింపల్లి బీసీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి..!

పజాభూమి,చంద్రగిరి:



జూలై 1వ తేదీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ ను అవ్వ, తాత, వికలాంగులకు ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా చంద్రగిరి మండలం పరిధిలోని ఎం.కొంగర వారిపల్లి పంచాయతీ నడింపల్లి గ్రామంలోని బీసీ కాలనీలో అధికారులు,కూటమి పార్టీ, స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ జూలై 1వ తేదీన వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం విధిగా చేపడుతుందని తెలిపారు.దానిలోభాగంగా మంగళవారం నడింపల్లి గ్రామంలోని బీసీ కాలనీలో ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేసి, కాలనీలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకన్నారు. చంద్రగిరి మండలంలో అధికారులచొరవతో ఈ కార్యక్రమాన్ని వందశాతం పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. పెన్షన్ దారులు ఇంటి వద్దనే ఉండి పెన్షన్ తీసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని,ప్రజల కష్టాలను, సమస్యలు తెలిసినవారు కాబట్టే నారా చంద్రబాబు నాయుడు ప్రతి నెల క్రమం తప్పకుండా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరిగుతుందని తెలిపారు.కక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ప్రకృతి సాగు పిఎండిఎస్ విధానంలో ప్రారంభించాలి :డిపిఎం షణ్ముగం

ప్రజా భూమి, తిరుపతి రూరల్




ప్రకృతి వ్యవసాయం ప్రారంభించే రైతులు మొట్టమొదట పీఎండిఎస్ విధానంతో ప్రారంభించాలని తిరుపతి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముగం అన్నారు. మంగళవారం తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ మండలం వేమూరు గ్రామంలో రైతు అయ్యప్ప నాయుడు బి ఆర్ సి కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు సిబ్బందితో కలిసి 30 రకాల విత్తనాలతో 200 పిఎండిఎస్ కిట్లు తయారుచేశారు. నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫామింగ్ పథకం మరియు భూలక్ష్మి ఎఫ్ పిసి ఆర్థిక సహాయ సహకారాలతో ఇప్పటివరకు దాదాపు 500 పీఎండీఎస్ కిట్లు తయారుచేశారు. ఈ సందర్భంగా డిపిఎం మాట్లాడుతూ ప్రతి రైతు ప్రకృతి సాగు పిఎండిఎస్ విధానంతో ప్రారంభించాలని తెలిపారు. ప్రతి ఒక్క ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు రైతులకు పిఎండిఎస్ వేయడం వల్ల పొలంలో కలిగే ప్రయోజనాలు శాస్త్రీయంగా, సాంకేతికంగా వివరించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో వ్యవసాయ శాఖ మరియు రైతు సాధికార సంస్థ సంయుక్తంగా పీఎండిఎస్ విధానాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తూ రైతుల పొలాల్లో పీఎండిఎస్ వేపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిపిఎం పట్టాభిరెడ్డి, భూలక్ష్మి ఎఫ్ పిసి సీఈవో డాక్టర్ గంగాధరం, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మధు, గీతా రాణి, శ్రీదేవి, హరికృష్ణ, ఐ సి ఆర్ పి లు, రైతులు ,మహిళలు పాల్గొన్నారు

## శ్రీశైలం మనలాన్ని మార్కాపురం డివిజన్లో విలీనం చేయాలి

గౌడసంఘం నాయకుడు ఇల్లూరి రంగస్వామి గౌడ్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం డివిజన్లోని గౌడ సంఘీయుల యొక్క మనవి. అయ్యా, మా యొక్క సంఘం యొక్క వారి నమస్సులతో చేయు వినతి ఏమనగా తమరు దయతో మార్కాపురం జిల్లా ఏర్పాటులో భాగంగా జరుగుతున్నటువంటి అనేక విషయ సేకరణలో శ్రీశైలం సున్నిపెంట లాంటి ప్రాంతాలను మార్కాపురానికి అతి చేరువలో ఉన్న కారణంగా, మా ప్రాంత జల ఆధారంగా మారబోతున్నటువంటి వెలుగొండ ప్రాజెక్టు యొక్క అత్యంత ముఖ్య భాగమైన కొల్లం వాగు పరిసరాల్లో ఉన్నటువంటి హెడ్ రెగ్యులేటర్ని నంద్యాల జిల్లా ఆత్మకూరు అటవీ శాఖ పరిధి నుంచి తప్పించి మార్కాపురం డి.ఎఫ్.ఓ పరిధిలోనికితీసుకువచ్చే ప్రయత్నంలో భాగంగా నంద్యాల జిల్లా కేంద్రానికి సుమారు 160 కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి శ్రీశైలం మండలాన్ని భౌగోళిక పరిస్థితులన్నిటినీ పరిశీలించి మార్కాపురం జిల్లా లో కలిపేలా గునచర్యతీసుకోవాల్సిందిగా కోరుతున్నాం మార్కాపురం డివిజన్ కేంద్రం కు అత్యంత సమీపాన(80 కి మీ) ఉన్నటువంటి శ్రీశైలం మండలం లో నివసించే వారందరిలో ఎక్కువ శాతం మార్కాపురం ప్రాంతంలో స్థిర,చర ఆస్తులను కలిగి ఉన్నారు. వారి యొక్క పిల్లల విద్యాభ్యాసం కోసం సుదూర ప్రాంతాలైన గుంటూరు విజయవాడ వెళ్లాలంటే వారు ఎన్నో వ్యయ ప్రయాసలు కోస్తున్నటువంటి పరిస్థితి గమనిస్తున్నాం. కానీ ఇటీవల కాలంలో శ్రీశైలం మండలం లో ఉన్నటువంటి అనేకమంది తల్లిదండ్రులు ఉన్నతమైనటువంటి విద్యను అందిస్తున్నటువంటి మార్కాపురం లోని వివిధ ఇంటర్మీడియట్ ఇంజనీరింగ్ ఫార్మసీ నర్సింగ్ వంటి కోర్సులలో ఇక్కడే చేర్చుతున్నా రు. హెడ్ రెగ్యులేటరీ ప్రస్తుతం ఆత్మకూరు ఫారెస్ట్ అధికారుల పరిధిలో ఉన్నందున నంద్యాల జిల్లాలో ఉన్నందున భవిష్యత్తులో అనేకమైనటువంటి శాస్త్రీయమైన సమస్యలకు మార్కాపురం జిల్లా ఏర్పడినతర్వాతఅవకాశమున్న.దని తమరు అన్ని విషయాల పట్లసమగ్రమైనటువం టి అవగాహనతో ఆలోచించి విచారించి మార్కాపురం జిల్లాలో శ్రీశైలం మండలాన్ని కలిపి లక్షలాదిమందికి.జీవనాధారమైనటువంటి వెలుగొండ ప్రాజెక్టు ద్వారా వచ్చే సాగు నీరు త్రాగునీరు లకు సంబంధించి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగువిధంగా ప్రభుత్వానికి నివేదికలు పంపి తమ యొక్క రిపోర్ట్ ఆధారంగా మార్కాపురం జిల్లాలో శ్రీశైలం అన్ని కలిపే లాగున ఈ ప్రాంత వాసులు పైన దయతో చేపట్టగలరని తమరిని వేడుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో మార్కాపురం గౌడ సంఘ అధ్యక్షులు ఇల్లూరి రంగస్వామి గౌడ్, దొంత లక్ష్మయ్య కంచర్ల నాగార్జున గౌడ్, ఇల్లూరి విజయభాస్కర్ గౌడ్, చింతకుంట్ల రాజశేఖర్ గౌడ్, వేములకొండ శ్రీనివాసులు గౌడు గజ్జ వెంకటేశ్వర్లు గౌడ్, గజ్జ సతీష్ గౌడు, దొంత గురు భూషణం గౌడ్, దంతా రంగారావు గౌడు పాల్గొన్నారు.

## ఏనుగుల దాడిలో మృతి చెందిన సిద్దయ్య కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సాయం ప్రకటించిన కూటమి ప్రభుత్వం..!

**- తిరుపతి డిఎఫ్ ఓ కార్యాలయంలో ఎమ్మెల్యే పులివర్తి నాని, డీఎఫ్ఓ వివేక్ కుటుంబ సభ్యులకు ఆర్థికసాయంఅందించారు.**

ప్రజాభూమి ,చంద్రగిరి:



నియోజకవర్గ పరిధిలోని,చిన్నగొట్టిగల్లు మండలం, చిట్టేచర్ల పంచాయతీ, దాసరిగూడెం కు చెందిన ఆర్. సిద్దయ్య కొద్దిరోజుల క్రితం ఏనుగుల దాడిలో మృత్యువాత పడ్డారు. ప్రభుత్వం వారి కుటుంబ సభ్యులకు 10 లక్షల రూపాయలు ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. తిరుపతి డిఎఫ్ఓ కార్యాలయంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, డీఎఫ్ఓ వివేక్ చేతుల మీదుగా పది లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందిం చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర మనోహార్ పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వానికి నారా చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి సిద్దయ్య కుటుంబన భ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులకు సాదర వీడ్కోలు

ప్రజాభూమి, రామచంద్రపురం





విజయ యాత్రలో భాగంగా ప్రాణ యోగ ఆశ్రమానికి వచ్చిన శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు తిరుగు కంచికి ప్రయాణం సందర్భంగా కైలాష్ గురూజీ సాగర వీడ్కోలు పలికారు.తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలంలోని కొత్త కండ్రిగ గ్రామ సమీపంలో గల ప్రాణ యోగ ఆశ్రమానికి విజయ యాత్రలో భాగంగా కంచి పీఠాధిపతులు శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి, శ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారు వచ్చారు. వారం రోజులపాటు ఆశ్రమంలో ప్రత్యేక పూజలు చేసి సోమవారం సాయంత్రం రాయల చెరువు కట్ట దిగువన ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం విజయ యాత్ర ముగించుకొని కంచి కి బయలుదేరారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాల నుండి అనేకమంది భక్తులు వచ్చి పీఠాధిపతుల ఆశీర్వాదం తీసుకున్నారు. ప్రాణ యోగ ఆశ్రమంతో పీఠాధిపతులకు ఆశ్రమ వ్యవస్థాపకులు కైలాస గురూజీ వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ సాదర వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో ధర్మవరం పట్టణానికి బీసీ ప్రీ-మెట్రిక్ హాస్టల్ మంజూరు

### ధర్మవరం పట్టణానికి బీసీ ప్రీ-మెట్రిక్ హాస్టల్ మంజూరు - విద్యారంగ అభివృద్ధిలో మరో అడుగు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవ,దృష్టితో ధర్మవరం పట్టణానికి బీసీ విద్యార్థుల కోసం ప్రీ-మెట్రిక్ హాస్టల్ మంజూరు అయ్యింది.బీసీ వర్గానికి చెందిన విద్యార్థుల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని ఈ హాస్టల్ను త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు వేగవంతమయ్యాయి.ఈరోజు మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు,బీసీ వెల్ఫేర్ శాఖ అధికారులతో కలిసి హాస్టల్ భవనం ఏర్పాటుకు అనుకూలమైన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ,ఈ విద్యా సంవత్సరానికే హాస్టల్ ప్రారంభించి విద్యార్థులను చేర్చుకోవాలని లక్ష్యంగా పనిచేస్తున్నాం. ముఖ్యంగా ధర్మవరం పట్టణానికి దూరంగా ఉన్న గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు ఇది ఎంతో అనుకూలంగా ఉండబోతోంది అని పేర్కొన్నారు.ఈ హాస్టల్ ద్వారా బీసీ విద్యార్థులకు నాణ్యమైన వసతి, భోజన సదుపాయాలు, మరియు చదువుకు అనుకూలమైన వాతావరణం కల్పించబడనుంది. ఇది విద్యారంగంలో సమానత్వాన్ని నెలకొల్పే దిశగా ముందడుగు కాగా, బీసీ వర్గాల విద్యార్థుల భవిష్యత్కు బలమైన భూమికను అందించనుంది. బీజేపీ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయం,విద్యా ప్రోత్సాహానికి కట్టుబడి పనిచేస్తోందని,ఈ హాస్టల్ మంజూరు దానికి నిదర్శనమని నేతలు హరీష్ బాబు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ శాఖ అధికారులు, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, ఆకులేటి వీరనారప్ప, సుబ్బారావు పేట పవన్ కుమార్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradeshand Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677